ప్రజాశక్తి
శనివారం 2 సెప్టెంబర్ 2023
8 పేజీలు




విశాఖపట్నం అనకాపల్లి

'దేశం'లో ఎంపీ సీట్ల కసరత్తు!

- సీనియర్లు, పలుకుబడి గలవారికే ప్రాధాన్యం
- శ్రీకాకుళానికి రామ్మోహన్, విశాఖకు భరత్ ?

అనకాపల్లికి బైరా ఫౌండేషన్ అధినేత దిలీప్ చక్రవర్తి దాదాపు ఖరారు!



ప్రజాశక్తి - గ్రేటర్ విశాఖ బ్యూరో

తెలుగుదేశం పార్టీ 2024 ఎన్నికలకు సంబంధించిన ఏర్పాట్లలో నిమగ్నమైంది. రాష్ట్రంలో జనసేన, బిజెపితో కలిసి వెళ్లేందుకు పొత్తుల కోసం వ్యూహరచన చేస్తూనే మరోవైపు పార్లమెంట్ స్థానాల ఖరారు కోసం కసరత్తు తీవ్రం చేసింది. అసెంబ్లీ నియోజకవర్గాలకైతే మిత్రపక్షాలతో సమస్యలు తలెత్తే అవకాశం ఉంటుంది తప్ప పార్లమెంట్‌కు ఆ సమస్య రాకపోవచ్చున్న ఆలోచనతో టిడిపి అధినేత చంద్రబాబు ఉన్నారు. ఈ నేపథ్యంలో రాష్ట్రంలో పలు ఎంపీ స్థానాలపై కసరత్తు పూర్తిచేసినట్టు భోగట్టా. ముఖ్యంగా ఉత్తరాంధ్రలోని విశాఖ, అనకాపల్లి పార్లమెంట్ స్థానాలు దాదాపు ఓకే చేసినట్టే అని పార్టీ వర్గాల నుంచి సమాచారం. ఎన్‌టిఆర్ నాణెం విడుదల కార్యక్రమానికి ఇటీవలే ఢిల్లీకి వెళ్లి వచ్చిన చంద్రబాబు హుటాహుటిన కొంతమంది (ఎంపీ ఆశావహుల)ని హైదరాబాద్ రప్పించుకుని లోకేష్‌తో కలిసి స్వయంగా మాట్లాడినట్లు సమాచారం. వీరిలో ప్రముఖంగా ఉమ్మడి విశాఖ జిల్లా పరిధిలోని అనకాపల్లికి చెందిన ప్రముఖ వ్యాపార వేత్త, బైరా ఫౌండేషన్ అధినేత బైరా దిలీప్ చక్రవర్తి ఉన్నారు. ఢిల్లీలో చక్రం తిప్పాలంటే ఎంపీలను చూపించాల్సిందేనన్న పట్టుదలతో బాబు ఏపిలోని 25 స్థానాలకూ అభ్యర్థులపై కసరత్తును చేపట్టారన్నది తెలుస్తోంది.

పార్లమెంట్ సీట్లు ఎవరికి? ఎందుకు?

రాష్ట్రంలో వైసిపిని అసెంబ్లీ, పార్లమెంట్ రెండు స్థాయిల్లోనూ ఎదుర్కొనే వ్యూహంతో చంద్రబాబు పావులు కదుపుతున్నారు. సొంత పార్టీలో సీనియర్లు, బయట నుంచి పేరు, ప్రఖ్యాతులు, సేవా దృష్టి, వ్యాపారాల్లో ఆరితేరిన వారి ఎంపికకు ప్రాధాన్యం ఇస్తున్నట్లు కనిపిస్తోంది. కాంగ్రెస్‌లో పలుకుబడి ఉన్నవారితోనూ రాష్ట్రంలో పలు జిల్లాల్లో మంతనాలు ఆరంభించినట్లు తెలుస్తోంది. శ్రీకాకుళం నుంచి చూసుకుంటే కింజరాపు రామ్మోహన్‌నాయుడు (మాజీ కేంద్ర మంత్రి ఎర్రన్నాయుడు) తనయుడు, 2019లో ఎంపీగా గెలిచి టిడిపి తరపున లోక్‌సభలో బలమైన వాదనలు వినిపిస్తున్న యువ నాయకునిగా పేరు తెచ్చుకున్నారు. ఆ జిల్లాలో రామ్మోహన్‌నాయుడు పట్ల ప్రజల్లో ఆదరణ తగ్గలేదు. గీతం సంస్థల అధ్యక్షులు ఎం.శ్రీభరత్ గత 2019 ఎన్నికల్లో పార్లమెంట్ స్థానానికి పోటీచేసి ఓటమి చెందారు. గెలుపు తక్కువ ఓట్లతో దూరమైన శ్రీభరత్ ఈ సారి విశాఖ పార్లమెంట్ బరిలో తన సత్తా చాటాలని వివిధ సేవా కార్యక్రమాల్లో నిమగ్నమవుతూ వస్తున్నారు. అధిష్టానం కూడా ఈయనకే ప్రాధాన్యమిచ్చే అవకాశాలు మిగతా 2లో..


వార్త 5లో..

విద్యుత్ బిల్లుల కాపీలను దగ్ధం చేస్తున్న జగ్గునాయుడు తదితరులు

భారాలపై సిపిఎం నిరసన

రితు సాహు మృతి కేసులో నలుగురు అరెస్ట్

ప్రజాశక్తి -ఎంవిపి కాలనీ : పశ్చిమ బెంగాల్ రాష్ట్రానికి చెందిన విద్యార్థిని రితు సాహు మృతి కేసులో నలుగురిని పోలీసులు శుక్రవారం అరెస్టుచేశారు. ఈ కేసును బెంగాల్ పోలీసులు హత్యా కోణంలో దర్యాప్తు చేశారు. హాస్టల్ యాజమాన్యం, బైజుస్ ఆకాశ్ సంస్థ, వైద్యం అందించిన ఆసుపత్రి డాక్టర్ల నిర్లక్ష్యంపై లభించిన ఆధారాల మేరకు శుక్రవారం సాధన లేడీస్ హాస్టల్-2 వార్డెన్ గన్ను కుమారి, సాధన హాస్టల్స్ 1, 2 యజమాని ఎచ్చెర్ల సూర్యకుమారి, ఆకాష్ బైజూస్ బ్రాంచ్, విశాఖపట్నం సిటీ అసిస్టెంట్ మేనేజర్ గంగుమల్ల నాగ వెంకట దుర్గారవికాంత్, బ్రాంచ్ మేనేజర్ గుండు రాజేశ్వరరావులను అరెస్టు చేశారు. ఐపిసి 304 సెక్షన్ కింద 14 రోజులు రిమాండ్‌కు పంపారు.



మొదటి పేజీ తరువాయి..

'దేశం'లో ఎంపీ సీట్ల కసరత్తు!

కనిపిస్తున్నాయి.

రాజకీయ ఉద్దండులకు నెలవైన అనకాపల్లిలోనూ...

రాష్ట్రంలోనే పార్లమెంట్‌కు ఉద్దండులను పంపించిన చరిత్ర గల అనకాపల్లి ఎంపీ స్థానం. విశాఖ ఉమ్మడి జిల్లాలో కీలకమైన 7 అసెంబ్లీ సెగ్మెంట్లు చోడవరం, మాడుగుల, అనకాపల్లి, పెందుర్తి, యలమంచిలి, పాయకరావుపేట, నర్సీపట్నం ఉన్నాయి. బైరా ఫౌండేషన్ పేరుతో పార్టీలకతీతంగా విరివిగా సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న ప్రముఖ వ్యాపారవేత్త బైరా సంస్థ అధినేత, దిలీప్ చక్రవర్తిని బరిలోకి ఈ సారి దించేందుకు టిడిపి అధిష్టానం దాదాపు గ్రీన్‌సిగ్నల్ ఇచ్చేసినట్టే. ఈయనకు దాదాపు టికెట్ ఖరారైనట్లే అని విశాఖ, అనకాపల్లి టిడిపి శ్రేణుల్లో చర్చ సాగుతోంది. దిలీప్ సివిల్స్‌లో ఉత్తీర్ణులై సెంట్రల్ డిఫెన్స్ విభాగంలో కొన్నాళ్లు విధులు నిర్వహించి తర్వాత బయటకొచ్చి సొంతంగా వ్యాపారాలు చేసుకుంటూ ఇండియా నుంచి సుమారు 3వేల మందిని యుఎస్‌కు ఉద్యోగులను పంపించడంతో ఈ ప్రాంతంలో వివిధ తరగతుల ప్రజలకు దగ్గరయ్యారు. రియల్ ఎస్టేట్, నిర్మాణ, ఫార్మా రంగంలో హైదరాబాద్, బెంగళూరు, విశాఖలో కార్యకలాపాలు నిర్వహిస్తున్నారు. ఐఎస్‌బి లాంటి సంస్థలకు గెస్ట్‌ఫ్యాకల్టీగా బైరా దిలీప్ వెళ్తుండడంతో చంద్రబాబు ఈయనపై దృష్టిసారించిట్లు తెలుస్తోంది. ఇటీవలే నారా లోకేష్ నుంచి దిలీప్‌కు పిలుపువచ్చింది. ఇక్కడ నుంచే టిడిపి సీనియర్ నేత చింతకాయల అయ్యన్నపాత్రుడు తన కొడుకు విజయ్‌కు టికెట్ కోసం అధిష్టానం వద్ద తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నట్లు తెలుస్తోంది. గెలుపు గుర్రాల కోసం చంద్రబాబు చేసే ప్రయత్నాలు ఈ సారి ఫలిస్తాయన్న ఆశాభావంతో ఆ పార్టీ శ్రేణులు ఉన్నాయి.

రిటైర్డ్ బ్యాంక్ మేనేజర్ కిరణ్మయికి సత్కారం

ప్రజాశక్తి-కలెక్టరేట్ (విశాఖ) : విశాఖపట్నం కో-ఆపరేటివ్ బ్యాంక్‌లో 35 సంవత్సరాలు వివిధ హోదాల్లో ఉద్యోగ బాధ్యతలు నిర్వహించి, సీనియర్ బ్రాంచ్ మేనేజర్‌గా విరమణ పొందిన సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి జె.వి సత్యనారాయణమూర్తి సతీమణి జె.కిరణ్మయిని శుక్రవారం సత్కరించారు. సిపిఐ జిల్లా కార్యాలయంలో పార్టీ నేతలు, ముఖ్యుల సమక్షంలో శుక్రవారం ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉమ్మడి విశాఖ సిపిఐ జిల్లా సమితికి రూ.50 వేలును విశాఖ, అనకాపల్లి, అల్లూరి జిల్లా కార్యదర్శులకు అందజేశారు. కిరణ్మయికి విశాఖపట్నం కో-ఆపరేటివ్ బ్యాంక్ అధ్యక్షులు చలసాని రాఘవేంద్రరావు, మూడు జిల్లాల కార్యదర్శులు ఎం.పైడిరాజు, బి.వెంకటరమణ, పి.సత్యనారాయణ అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బి.వెంకటరావు, జిఎస్‌జె.అచ్యుతరావు, డి.మార్కండేయులు, జి.కాసులరెడ్డి, కె.సత్యనారాయణ, కె.సత్యాంజనేయ, ఎ.విమల తదితరులు పాల్గొన్నారు.

881వ రోజుకు దీక్షలు

ప్రజాశక్తి- కలెక్టరేట్ (విశాఖ) : స్టీల్‌ప్లాంట్, ఇతర ప్రభుత్వ రంగ సంస్థల ప్రయివేటీకరణ వ్యతిరేకిస్తూ జివిఎంసి గాంధీ విగ్రహం వద్ద కార్మిక, ప్రజాసంఘాల జెఎసి ఆధ్వర్యాన చేపట్టిన దీక్షలు శుక్రవారం నాటికి 881వ రోజుకు చేరాయి. దీక్షల్లో సిఎఫ్‌టియుఐ సంప్రదాయ మత్స్యకార మహిళలు కె.లక్ష్మి, ఎం.లక్ష్మి, జి.లక్ష్మి, ఎం.గురమ్మ, బి.కొండ, జి.నూకాలమ్మ, దుర్గాలమ్మ, కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

మానవత్వం చాటుకున్న మంత్రి అమర్‌నాథ్

ప్రజాశక్తి- ఎంవిపి కాలనీ : రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి రక్తపు మడుగులో సహాయం కోసం ఎదురుచూస్తున్న ఇద్దరు క్షతగాత్రులకు రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్‌నాథ్ సహాయం అందించి వారిని ఆసుపత్రికి తరలించి మానవత్వం చాటుకున్నారు. బుచ్చయ్యపేట మండలం రాజాం గ్రామానికి చెందిన పినపోలు నాగేశ్వరరావు, అతని తమ్ముని కుమారుడు సంజయ్ ద్విచక్ర వాహనంపై శుక్రవారం మధ్యాహ్నం విశాఖ వైపు వస్తూ రైలింగ్‌ను ఢీకొని కిందపడి తీవ్ర గాయాలపాలయ్యారు. ఇదే సమయంలో మంత్రి అమర్‌నాథ్ అనకాపల్లి నియోజకవర్గంలో కార్యక్రమాలు ముగించుకుని విశాఖపట్నం వస్తున్న సమయంలో వీరిద్దరిని చూసి, వాహనం దిగి వెంటనే తన కాన్వాయ్‌లో ఉన్న ఒక వాహనం ద్వారా క్షతగాత్రులను పోలీసుల సహాయంతో లంకెలపాలెం సిహెచ్‌సికి తరలించారు. అక్కడ ప్రాథమిక చికిత్స జరుగుతున్న సమయంలోనే మరో రెండు అంబులెన్స్‌లను ఆసుపత్రికి పంపించి మెరుగైన వైద్యం కోసం విశాఖ పంపించాలని వైద్యాధికారులను మంత్రి ఆదేశించారు.

జనరల్ నోటీసు

(ఇండియన్ సెక్సషన్ యాక్ట్ సెక్షన్ 372 ప్రకారం)

మహారాజశ్రీ అనకాపల్లి ప్రిన్సిపాల్ సీనియర్ సివిల్ జడ్జివారి కోర్టులో

S.O.P.No: 2/2023

Between :
మేడిశెట్టి నానాజీ ....పిటిషనరు
And :
స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా, లంకెలపాలెం బ్రాంచ్
రి.బై బ్రాంచ్ మేనేజర్ ...రెస్పాండెంట్

పై నెంబర్ పిటిషనరు తన తండ్రి అయిన మేడిశెట్టి అప్పలస్వామి తన జీవిత కాలంలో రూ.1,00,000/- ఇందలి రెస్పాండెంట్ బ్యాంకునందు టర్మ్ డిపాజిట్ చేసినారనిన్ని అనంతరం రెన్యూ చేస్తూ ఉండగా నామిని అయిన అతని భార్య అతనికంటే ముందుగా కాలం చేసినారనిని అనంతరం ఎటువంటి నామినేషన్ లేకుండా సదరు దిపోజిటర్ అయిన మేడిశెట్టి అప్పలస్వామి తేది.16.8.2022 దిన చనిపోయినారనిన్ని, అందువలన అతను విడిచిపెట్టిన ఏకైక వారసుడు అయిన ఇందలి పిటిషనరు సదరు డిపాజిట్ సందున్న సొమ్మును అందుపై వడ్డీతో సహా పొందుటకు చట్ట ప్రకారం అర్హుడై ఉన్నాడనిన్ని, ఆ ప్రకారంగా రెస్పాండెంట్ బ్యాంకువారిని కోరగా సాక్ష్యాదారాలు పరిశీలించి రెస్పాండెంట్ బ్యాంకువారు పిటిషనరును సక్సషన్ సర్టిఫికెట్ దాఖలు చేయవలసిందిగా.. కోరినందున, ఆక్రమములో పిటిషనరు, మరణించిన తన తండ్రి మేడిశెట్టి అప్పలస్వామి తరపున వారసునిగా నిర్ణయిస్తూ సక్సషన్ సర్టిఫికెట్ ఇప్పించగోరి పై నెంబర్ పిటిషనును దాఖలు చేసియున్నారు. గావున అందును గురించి ఎవరికైనను ఎటువంటి ఆక్షేపణలున్న యెడల అట్టివారు **తే.11.9.2023 దీన ఉదయం 10-30 గంటలకు** స్వయముగా పై కోర్టులో హాజరై తెలియ జేయగలందులకు కోరడమైనది. లేనియెడల కోర్టువారు పిటిషనును పరిశీలించి తగు విధంగా పరిష్కరించడమగునని ఇందు మూలంగా తెలియజేయడమయినది.

(By order of court)
M. Pydiraju, Advocate
Thummapala Village,
Anakapalle Mandal

గండి బాబ్జీ జన్మదిన వేడుకలు

ప్రజాశక్తి-కలెక్టరేట్ (విశాఖ) : మాజీ ఎమ్మెల్యే, టిడిపి దక్షిణ నియోజకవర్గ ఇన్‌ఛార్జి గండి బాబ్జీ జన్మదిన వేడుకలు శుక్రవారం టిడిపి జిల్లా కార్యాలయంలో జరిగాయి. పార్టీ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు, పార్టీ మీడియా కో-ఆర్డినేటర్ కె.గోపాల్‌రెడ్డి తదితరులు బాబ్జీకి పుష్పగుచ్ఛాలు ఇచ్చి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

అయ్యన్నపాత్రుడు అరెస్టు అక్రమం : పల్లా

ప్రజాశక్తి-కలెక్టరేట్ (విశాఖ) : టిడిపి మాజీ మంత్రి అయ్యన్నపాత్రుడును అరెస్టు అక్రమం అని టిడిపి విశాఖ జిల్లా అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు ఆరోపించారు. శుక్రవారం టిడిపి కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ, అయ్యన్నపాత్రుడు అరెస్ట్‌ను తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ఇది అరెస్టు కాదు కిడ్నాప్ అని ఆరోపించారు. కృష్ణా జిల్లా పోలీసులు మఫ్టీలో వచ్చి అరెస్ట్ చేయడం ఏమిటని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో టిడిపి దక్షిణ ఇన్‌ఛార్జి గండి బాబ్జీ పాల్గొన్నారు.

టాటా క్విజ్ విజేతగా విశాఖ విద్యార్థి

ప్రజాశక్తి -ఎంవిపి కాలనీ : భారతదేశపు అత్యంత ప్రతిష్టాత్మకమైన బిజినెస్ క్విజ్ టాటా క్రూసిబుల్ క్యాంపస్ క్విజ్ 2023 క్లస్టర్ 1 ఫైనల్స్‌లో విశాఖపట్నంలోని ఎంవిపి కాలనీ సమతా కాలేజీకి చెందిన అక్షయ్ వల్లే విజేతగా నిలిచారు. విజేత రూ.35 వేలు నగదు బహుమతితో పాటు జోనల్ ఫైనల్స్‌లో స్థానం సంపాదించారు.

మహారాజశ్రీ విజయవాడ ఏ.పి. కో-ఆపరేటివ్ ట్రిబ్యునల్ నందు, విజయవాడ

O.A.No: 31/2020

Between:
The District Co-Operative Central Bank Ltd., Visakhapatnam, Visakhapatnam District .... Appellant

AND

The Deputy Registar of Co_Operative Societies, Visakhapatnam and 8 others ... Respondents

To,
Respondent No-2:
The E.S.I. Employees Co-Operative Thrift & Credit Society Ltd., No.B-2002, Rep by its P.I.C, Gandhigram, Malkapuram, Visakhapatnam.

పై అప్పీలులో 2వ రెస్పాండెంట్ అయిన మీ హాజరు నిమిత్తం వాయిదా అయివున్నది. కావున ది.03-10-2023వ తేదీన ఉదయం గం.10.30 ని.లకు మీరు స్వయంగా గానీ, మీ తరపున వకాల్తు పొందిన న్యాయవాది ద్వారా గానీ ట్రిబ్యునల్ వారి ఎదుట హాజరై పై పిటీషనులో తమ అభ్యంతరాలను తెలియ చేసుకోగలరు. లేని యెడల అప్పీలు మీ పరోక్షమున తీర్మానించబడును. కావున తెలియపర్చడమైనది.

(By order of the A.P. Co-Operative Tribunal, Vijayawada)

C.V. Subrahmanyeswara Rao, Advocate
26-20-15, 2nd FLOOR, Swamy Street,
Gandhinagar, VIJAYAWADA-520 003

IN THE COURT OF THE PRINCIPAL SENIOR CIVIL JUDGE, KAKINADA

E.P. No.56 / 2022 in O.S. No.63 / 1984

Between:
Kothapalli China Mutyalamma ...DHr/Petitioner
and
Vasireddy Peda Mutyalamma (died) and others ...JDrs/Respondents

8th JDR/Respondent:
Uppuluri Srinamma, S/o. Veera Venkateswara Rao, D.No.1-91-151, M.V.P. Colony, Near T.T.D. Kalyana Mandapam, Visakhapatnam.

పై నెంబరు అమలు గ్రంథములో JDr కు రావలసిన డిక్రీ 8వ JDr/Respondentకు శ్రీ కోర్టువారి ఆర్డరు ప్రకారం Order-21, Rule-22 నోటీసులు పంపినను తీసుకొనక ఉద్దేశ్యపూర్వకముగా కాలయాపన చేయుచున్నారు. కావున శ్రీ కోర్టువారు మీ హాజరు నిమిత్తం ది.**13-09-2023** తేదీకి వాయిదా వేసి యున్నారు. కావున మీరు ఆరోజు ఉదయం **10.30** ని॥లకు మీరు పై కోర్టువారి ఎదుట స్వయంగా గాని, మీ వకీలు ద్వారా గాని హాజరయ్యి మీ ఆక్షేపణలు తెలుపుకోవలెను. లేనిచో మీ పరోక్షముగా మీరు తీర్మానితులు అవుదురు.

(కోర్టువారి ఉత్తర్వుల ప్రకారం)

భద్రిరాజు సుబ్బారావు
DHr తరపు అడ్వకేట్,
కాకినాడ, సెల్: 9390209021

IN THE HONOURABLE COURT OF THE 1st ADDITIONAL JUNIOR CIVIL JUDGE VIZIANAGARAM.
O.S. 526/2020

Between:
Gundu Varam Babu ......Plaintiff
And:
Sodavaram Krishna Sagar and another ......Defendants

To
1. Sodavaram Krishna Sagar, S/o Suryanarayana, aged 52 years, Hindu, Employee, Residing at D. No. 54-17-105, Bhanu Nagar, Near SBI Bank, H.B. Colony, Visakhapatnam
2. Smt. Sodavaram Kousalya, W/o Krishna Sagar, aged 46 years, Hindu, Housewife, Residing at D. No. 54-17-105, Bhanu Nagar, Near SBI Bank, H.B. Colony, Visakhapatnam

NOTICE

Take notice that the plaintiff filed the above suit for Specific Performance of the Agreement of Sale dated 05-04-2018 executed by you in favour of the plaintiff in respect of the plaint schedule vacant sites and the said suit stands posted to 14-09-2023 for notice to you. If you got any objection in the above suit you can appear in person or through an advocate and file your objections if any on **14-09- 2023 at 10-30 A.M** in the above Court.

L.SATYANARAYANA.
Advocate for the Plaintiff
Plot No.25, D.No.20-18/1-25,
Sainath Colony,
Near M.R.College Stadium,
VIZIANAGARAM-535002

నిరుపేదలకు అన్నదానం

ప్రజాశక్తి-కలెక్టరేట్ (విశాఖ) : చారిటీ బాక్స్ ఆధ్వర్యాన నగరంలోని పలు చోట్ల శుక్రవారం నిరుపేదలకు అన్నదానం నిర్వహించారు. పెదవాల్తేరులోని పట్టణ నిరాశ్రయుల వసతి గృహం, కొమ్మాది జంక్షన్లో గల అంధుల ఆశ్రమం, బీచ్ రోడ్డులో నిరాశ్రయులకు భోజనం ప్యాకెట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో చారిటీ బాక్స్ సంయుక్త కార్యదర్శి కొంతం శివాజీ ప్రసాద్, సభ్యులు మదీనా బీబీ (మున్నీ), శ్రీకాంత్, లక్కోజు నూకరాజు తదితరులు పాల్గొన్నారు.

IN THE HONOURABLE COURT OF THE SENIOR CIVIL JUDGE, VIZIANAGARAM
O.S.No. 20/2016

Between
Imandi Chupuk Kumar, being minor rep. by his mother and natural guardian Imandi Sumitha ....Plaintiff.
And
Iamandi Narayana & others .....Defendants.

To
R.4. Imandi Ammaji, Wo Late Narayana Rao, resident of Door No.10-41-5/A, Ramnagar, Visakhapatnam

Please take notice that, Legal Representive petitition in I.A. 537 /2022, and Abatement petition in I.A.540/2022 and Section 5 Petition in I.A.538/2022 are stands posted to **15-9-2023 at 10-30 am** for your appearance. If you faile to appear in person or through advocate, you will be dicided exparte.

Sri.S.N.M.Raju
Advocate,
Vizianagaram

IN THE HON'BLE COURT OF THE III ADDL. CHIEF METROPOLITAN MAGISTRATE AT: GAJUWAKA
C.C.266/2018

Between:
M/s. Shriram City Union Finanace Ltd, Gajuwaka Branch,
Rep by its Senior Office Assistant
Sri K. Jagadeeswara Rao ... Complainant
And:
Mavuri Subramanyam ... Accused

NOTICE

To,
The Accused :
Mavuri Subramanyam,
S/o. Rama Rao, Hindu,
aged about 38 years,
R/at D.No.48-48/2,
Pedavalasa Village,
Gudem Kotha Veedhi MD,
Visakhapatnam District.

Please take notice that the above named complainant filed the above C.C against you under Section 138 & 142 of NI Act., and the matter stands posted **15-09-2023** for your appearance. You are hereby required to apper before the Hon'ble Court either in person or through duly instructed Advocate **15-09-2023 at 10:30 A:M** in the above Hon'ble Court to answer all material questions, failing which the matter will heard and determined in your absence, exparte as per law.

(By Order of the Hon'ble Court)
K.S.N. MURTHY, Advocate
Gajuwaka, Visakhapatnam.

IN THE HON'BLE COURT OF THE II ADDL. JUNIOR CIVIL JUDGE AT: VISAKHAPATNAM
O.S.1670/2022

Between :
State Bank of India, **SME Centre,**
Maharanipeta, Visakhapatnam,
Rep. by its Manager
K.Joy Navamani ...Plaintiff
And:
M/s. SRK Enterprises,
Rep. by its Proprietor:
Kolli Bala Krishna & another ...Defendants

SUMMONS

To,
D-1: M/s. SRK Enterprises,
Rep. by its Proprietor:
Kolli Bala Krishna,
S/o. K. Rama Krishna,
D.No.1-250, Adivivaram Village,
Langaruvu, Simhachalam,
Visakhapatnam-28.
D-2: Kolli Bala Krishna,
S/o. K. Rama Krishna,
Proprietor of M/s.SRK Enterprises,
Hindu, aged 37 years, Rest-do-

Please take notice that the above named plaintiff has instituted the above suit against you for recovery of loan amount with subsequent interest and costs and other reliefs. You are hereby summoned to appear in the above Court in person or through a Pleader duly instructed, and the matter stands posted to **20-09-2023** at **10:30 A.M** for your appearance, in default of your appearance on that day the suit will be heard and determined in your absence basing on the material available in the Court.

(By Order of the Hon'ble Court)
Smt. **L.V. RAMANI,**
Advocate, Visakhapatnam.

IN THE HON'BLE COURT OF THE II ADDL. JUNIOR CIVIL JUDGE AT: VISAKHAPATNAM
O.S. 1827/2022

Between:
STATE BANK OF INDIA,
SME Centre, Visakhapatnam,
Rep. by its Manager ...Plaintiff
And:
Ayyappa Fruits Wholesale Shop,
Rep. by its Proprietor:
Bhojanki Arjuna & Another ...Defendants

SUMMONS

To,
D-1:Ayyappa Fruits Wholesale Shop,
Rep. by its Proprietor:
Bhojanki Arjuna, D.No.1,
Opp. Bommana Main Road,
New Gajuwaka,
Visakhapatnam-530026.
D-2: Bhojanki Arjuna,
S/o. Yerru Naidu, Hindu,
aged 46 years, Proppprietor of
Ayyappa Fruits Wholesale Shop,
D.No.1-1, Adduru,
Chodavaram Mandal,
Visakhapatnam-531036.

Please take notice that the above named plaintiff has instituted the above suit against you for recovery of suit amount and with subsequent interest and costs, other reliefs and the suit stands posted to **12-09-2023** for your appearance. You are hereby summoned to appear before the Hon'ble Court either in person or through duly instructed Advocate on **12-09-2023** at **10:30 A.M** in the above Court to answer all material questions, failing which the suit will be heard and determined in your absence, exparte as per law.

(By Order of the Hon'ble Court)
K. VEDAVATHI, Advocate
Balaji Nagar, Siripuram, VSP

IN THE HON'BLE COURT OF THE III ADDL. JUNIOR CIVIL JUDGE AT: VISAKHAPATNAM
O.S. 1353/2022

Between :
INDIAN BANK, Seethammapeta Branch, Visakhapatnam,
Rep. by its Branch Manager ...Plaintiff
And:
P. Nagamani ...Defendant

SUMMONS

To,
The Defendant :
P. NAGAMANI, W/o.Not Known,
R/at D.No.50-12-9, Seethammapeta,
Visakhapatnam-16.
C/o.B. Sreenu Babu,
D.No.22-73-26/4,
Near Town Hall Road,
Seetaramaswamy Temple Street,
Visakhapatnam-530001

Please take notice that the above named plaintiff has instituted the above suit against you for recovery of suit amount and with subsequent interest and costs, other reliefs and the suit stands posted to **25-09-2023** for your appearance. You are hereby summoned to appear before the Hon'ble Court either in person or through duly instructed Advocate on **25-09-2023** at **10:30 A.M** in the above Court to answer all material questions, failing which the suit will be heard and determined in your absence, exparte as per law.

(By Order of the Hon'ble Court)
G. LAKSHMI RAMBABU,
S. VARALAKSHMI
Advocates, Visakhapatnam.

ల్యాండ్ పూలింగ్ నిర్వాసితులకు నయవంచన

- సిపిఎం కార్పొరేటర్ డాక్టర్ బి. గంగారావు
- నాలుగున్నరేళ్లవుతున్నా కేటాయించని స్థలాలు
- సిపిఎం ఆధ్వర్యాన బాధిత రైతుల వంటావార్పు
- 4న తహశీల్దార్ కార్యాలయ ముట్టడికి హెచ్చరిక

ప్రజాశక్తి-పద్మనాభం: ల్యాండ్ పూలింగ్ పేరుతో పేద నిర్వాసిత రైతులను రాష్ట్ర ప్రభుత్వం దగా చేసి మోసపుచ్చిందని సిపిఎం కార్పొరేటర్ డాక్టర్ బి.గంగారావు మండిపడ్డారు. భూసేకరణ తర్వాత రైతులకు ఇవ్వాల్సిన జాగాల పంపిణీలో చేతివాటం చూపడంతోపాటు జాప్యాన్ని నిరసిస్తూ శుక్రవారం నర్సాపురం లేఅవుట్ వద్ద సిపిఎం ఆధ్వర్యంలో వంటావార్పు, ధర్నా నిర్వహించారు. ప్రభుత్వం తక్షణం స్పందించకుంటే ఈనెల 4న తహశీల్దార్ కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు.

ఈ సందర్భంగా గంగారావు మాట్లాడుతూ, తునివలస పంచాయతీ నర్సాపురం గ్రామానికి చెందిన సర్వే నెంబర్ 74, 76, 91లలో 190 ఎకరాలు భూమిని 2019లో 110 రైతుల నుంచి సేకరించిందన్నారు. ఈ సందర్భంగా నర్సాపురం పాఠశాల వద్ద అప్పట్లో నిర్వహించిన గ్రామసభలో జిరాయితీ రైతులకు ఎకరాకు 900గజాలు, ఏ ఆధారంలేని రైతులకు 450గజాల ప్లాట్లు చెల్లింపునకు ఒప్పందం కుదిరిందన్నారు. అప్పట్లో ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావుతోపాటు స్థానిక నేతల మాటలను నమ్మి రైతులు మూకుమ్మడి ల్యాండ్‌పూలింగ్‌కు తమ భూములిచ్చారని, అయితే నాలుగున్నరేళ్లు గడిచినా నిర్వాసిత రైతులకు స్థలాల కేటాయింపు జరగలేదన్నారు.



బాధిత నిర్వాసిత రైతుల ధర్నాలో పాల్గొన్న సిపిఎం నేతలు

చేసుకున్న ఒప్పందం ప్రకారం రైతులకు స్థలాల ఇవ్వని ప్రభుత్వం, మరోవైపు రైతుల నుంచి సేకరించిన భూముల్లో 7,500మందికి పట్టాలిచ్చే పనులు మాత్రం చురుగ్గా చేయడం దుర్మార్గమన్నారు. ప్రభుత్వం, స్థానిక నేతల మాటలను నమ్మి మోసపోయిన రైతులకు న్యాయం చేసేవరకు సిపిఎం పోరాటం చేస్తుందన్నారు. భూములిచ్చిన నిర్వాసిత రైతులకు స్థలాల కేటాయింపులో అన్యాయం చేస్తున్నారని, బినామీలంతా మంచి స్థలాలను ఎంచుకుని, మిగిలిన ప్లాట్లను రైతులకు కట్టబెట్టాలని చూస్తున్నారని మండిపడ్డారు. దీనిపై సోమవారం తహశీల్దార్ కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో సిపిఎం నేతలు ఆర్ఎస్ఎస్ మూర్తి, రైతులు ఎం అప్పలనాయుడు, ఎస్ సన్యాసిరావు పాల్గొన్నారు.

అనుమతి వచ్చిన వెంటనే ఎల్‌సిలు

నర్సాపురం లేఅవుటులో సిపిఎం ఆధ్వర్యంలో ల్యాండ్ పూలింగ్ నిర్వాసితుల వంటావార్పు ఆందోళన సమాచారం తెలుసుకున్న స్థానిక సిఐ ఎన్.సన్యాసినాయుడు నిరసన శిబిరం వద్దకు చేరుకుని సిపిఎం నేతలు గంగారావు, ఆర్ఎస్ఎన్.మూర్తి, రైతులతో చర్చించారు. అనంతరం తహశీల్దార్ తోట శ్రీవల్లికూడా అక్కడకు చేరుకుని రైతులతో మాట్లాడారు. స్థలాలు సిద్ధంగా ఉన్నాయని, ప్రభుత్వం నుంచి అనుమతి రాగాలనే ఎల్‌సిలు అందజేస్తామన్నారు.

నేత్రదానంపై వక్తృత్వ పోటీలు

ప్రజాశక్తి- సీతమ్మధార: జాతీయ నేత్రదాన పక్షోత్సవాలు పురస్కరించుకుని జిల్లా అంధత్వ నివారణ సంస్థ ప్రోగ్రామ్ మేనేజర్ డాక్టర్ పి విశ్వమిత్ర ఆధ్వర్యంలో సిఐఐ యంగ్ ఇండియన్స్ ప్రభుత్వ ప్రాంతీయ కంటి ఆసుపత్రితో కలిసి విద్యార్థులకు నేత్రదానం ఆవశ్యకతపై వక్తృత్వ పోటీలను నిర్వహించారు. పోటీల్లో పాల్గొన్న విద్యార్థుల సృజనాత్మకతకను సీఐఐ యంగ్ ఇండియన్స్ డాక్టర్ త్రిప్తి యెరమిల్లి, రాయ్ కొడాలి మెచ్చుకున్నారు. నేత్రదానం ప్రాముఖ్యతను విపులంగా వివరించారు.అలాగే ఆకాశవాణిలో నేత్రదానం ఆవశ్యకతపై డాక్టర్ పి.విశ్వామిత్ర శ్రోతలకు అర్థమయ్యేలా మాట్లాడారు. ఈ కార్యక్రమం శనివారం ఉదయం ఆకాశవాణి ఆరోగ్యమే మహాభాగ్యం కార్యక్రమంలో ఉదయం 7:15 గంటలకు ప్రసారమౌతుందని ఆల్ ఇండియా రేడియో ప్రతినిధి సూర్య ప్రకాష్ తెలిపారు.

చట్టాలకు హిందీ పేర్లు సరికాదు

ప్రజాశక్తి- విశాఖ లీగల్ : దేశంలోని క్రిమినల్ చట్టాలైన ఇండియన్ పీనల్ కోడ్, ఇండియన్ ఎవిడెన్స్ యాక్ట్, క్రిమినల్ ప్రొసీజర్ కోడ్ పేర్లను హిందీ ప్రిఫిక్స్ భారతీయ నాగ్రిక్ లేదా సంహితతో ప్రిఫిక్స్ చేయడానికి అనుమతించడం రాజ్యాంగంలోని ఆర్టికల్ 348ని పూర్తిగా ఉల్లంఘించడమేననిసీనియర్ న్యాయవాది, న్యాయ నిపుణుల ప్రెసిడెంట్ ఫోరమ్ కుప్పిలి మురళీధర్ అన్నారు. దేశంలో 16 కంటే ఎక్కువ రాష్ట్రాల్లో ముఖ్యంగా ఉత్తర, తూర్పు రాష్ట్రాల్లో ప్రజలు హిందీ మాట్లాడడం, అర్థం చేసుకోలేరన్నారు. అధికార భాషా చట్టం 1963కు వ్యతిరేకంగా ఉన్న విస్తారమైన జనాభాపై హిందీని రుద్దాలనుకోవడం, కేంద్ర, రాష్ట్ర శాసనసభలచే రూపొందించబడిన అన్ని చట్టాలు,శాసనాలు ఆంగ్ల భాషను తప్పనిసరిగా అనుసరించాలన్నారు. జాతీయ చట్టాలకు హిందీ పేర్లను ఉపయోగించడం సరికాదన్నారు.

అభివృద్ధి పనులను వేగవంతం చేయండి

ప్రజాశక్తి-వేపగుంట : గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో మంజూరైన నిధులతో చేపట్టిన పనులను వేగవంతం చేసి త్వరగా పూర్తి చేయాలని వైసిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి అన్నంరెడ్డి అజయ్‌రాజ్ అన్నారు.శుక్రవారం 93వ వార్డు పరిధిలో చేపడుతున్న పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, ఎమ్మెల్యే అదీప్‌రాజ్ గడపగడపకు పర్యటనలో వచ్చిన వినతుల మేరకు ఆరు పనులు మంజూరుకాగా, ఐదు పూర్తయ్యాయన్నారు. కార్యక్రమంలో 94వ వార్డు వైసిపి అధ్యక్షుడు ఆదిరెడ్డి మురళీ, 93వ వార్డు అధ్యక్షులు దాసరి అన్నపూర్ణ, వైసిపి వార్డు గౌరవాధ్యక్షుడుబంటు సత్తిబాబు,దాసరి సత్తిబాఉ, శ్రీకాంత్,నిర్మల, సచివాలయ సిబ్బంది సంతోష్, ఝాన్సీ, అప్పలరాజు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులకు శంకుస్థాపన

ప్రజాశక్తి-సీతమ్మధార : స్మార్ట్‌సిటీ అభివృద్ధిలో భాగంగా అక్కయ్యపాలెం మహారాణి పార్లర్ వద్ద రూ.96 లక్షలతో వాటర్ మౌంటెన్ నిర్మాణం, ఇతర అభివృద్ధి పనులకు వైసిపి ఉత్తర నియోజకవర్గ వైసిపి సమన్వయకర్త కెకె.రాజు శుక్రవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ట్రాఫిక్‌కు అంతరాయం, సిగ్నల్ సమస్యలు తలెత్తకుండా తగిన విధంగా నిర్మాణాలు చేపట్టనున్నట్లు వెల్లడించారు. కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ కట్టమూరు సతీష్, డిప్యూటీ ఫ్లోర్‌లీడర్ బాణాల శ్రీనివాసరావు కార్పొరేటర్స్ అనిల్ కుమార్‌రాజు, అల్లు శంకరరావు ఉషశ్రీ, ఆళ్ల లీలావత్మి, శ్రీను, పీలా వెంకటలక్ష్మి కార్పొరేషన్ డైరెక్టర్స్ వెంకటేష్, గోవింద్ పాల్గొన్నారు.



శంకుస్థాపన చేస్తున్న కెకె.రాజు

181మందికి ఉచిత కంటి పరీక్షలు

ప్రజాశక్తి -తగరపువలస : భీమిలి మండలం చిప్పాడలో దివీస్ సంస్థ ఆధ్వర్యంలో నగరంలోని ఎల్వీ ప్రసాద్ నేత్ర వైద్యవిజ్ఞాన సంస్థ సహకారంతో శుక్రవారంఉచిత నేత్ర వైద్యశిబిరం నిర్వహించారు. 181 మందికి కంటి పరీక్షలు చేసిన నేత్ర వైద్య నిపుణులు, సిబ్బంది, వారిలో 15 మందికి కంటిఅద్దాలు అవసరమని గుర్తించి, అందజేస్తామన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ వి రమావతి, వైసిపి నాయకులు సూరిబాబు, ఎస్ రఘునాథరెడ్డి, గ్రామ పెద్దలు శివాజీ, ఈశ్వరరావు, రాంబాబు వైద్యులు సీతారాం, నక్షత్రశ్రావణి, అరుణ్, సిఎస్ఆర్ ప్రతినిధులు నాగరాజు, నరసింహారావు, హరికృష్ణనాయుడు పాల్గొన్నారు

తెలుగు పద్యాన్ని పరిరక్షించుకుందాం

ప్రజాశక్తి- సీతమ్మధార : పద్యం తెలుగువారి సాంస్కృతిక ఆస్తి అని, దానిని కాపాడి భావితరాలకు అందించాల్సిన బాధ్యత ప్రపంచంలోని తెలుగువారి అందరిపైనా ఉందని ప్రముఖ పద్య శిక్షకులు కొల్లారపు ప్రకాశరావుశర్మ అన్నారు, అమెరికా సంయుక్త రాష్ట్రాలలో స్థిరపడిన ఆయన, విశాఖ సాహితి ఆహ్వానం మేరకు 'ప్రాచీన పద్య కవిత నుండి ఆధునిక పద్య కవిత రచన వరకు' అనే అంశంపై ప్రసంగించారు, అమెరికా సంయుక్త రాష్ట్రాల నుండే నిత్యం ఇంటర్నెట్ ద్వారా ఎంతో మందికి పద్య రచనలో శిక్షణను ఇస్తున్నామని, ఈ అవకాశాన్ని తెలుగు ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు, విశాఖ సాహితీ అధ్యక్షురాలు ఆచార్య కోలవెన్ను మలయవాసిని మాట్లాడుతూ అమెరికా సంయుక్త రాష్ట్రాల్లో స్థిరపడినప్పటికీ కొల్లారపు ప్రకాశరావు శర్మ గ్గా తెలుగు సాహిత్యంపై వున్న అభిమానంతో పద్యానికి పూర్వవైభవం తీసుకురావడానికి కృషి చేయడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో విశాఖ సాహితి ఉపాధ్యక్షురాలు డాక్టర్ కందాళ కనకమహాలక్ష్మి కార్యదర్శి శంకర్‌నీలు భాగవతుల పాల్గొన్నారు, కార్యక్రమానికి సమన్వయకర్తగా వేదుల కామేశ్వర శర్మ, కొచ్చర్లకోట సత్యనారాయణమూర్తి వ్యవహరించారు

'ఆర్గానిక్' కూరగాయల సేకరణ

ప్రజాశక్తి -ఆనందపురం: మండలంలోని పాలవలస గ్రామంలో ప్రకృతి వ్యవసాయ విధానంలో పండించిన కూరగాయలను అవని ఆర్గానిక్ సిబ్బంది సేకరించారు.పాలవలస గ్రామంలో రైతులతో అవని ఆర్గానిక్స్ కుదుర్చుకున్న ఒప్పందం మేరకు పది మంది రైతుల్లో నలుగురు పండించిన గోంగూర, ఎర్రతోటకూర, తెల్లతోటకూర, అనప, బరబాటీ, బొప్పాయి, అరటికాయలను సేకరించి తర్లువాడలోని అవని ఆర్గానిక్స్ గోడౌన్‌కు తరలించారు. ఈ కార్యక్రమంలో నేచురల్ ఫార్మింగ్ అధికారి వనజ మాట్లాడుతూ, ఆర్గానిక్ పద్ధతిలో పండించే కూరగాయలు ఆరోగ్యానికి మేలు చేస్తాయన్నారు తెవని ఆర్గానిక్ సంస్థ తరపున రైతులకు తగిన ప్రోత్సాహం అందిస్తున్నామన్నారు. ఎంఎ. రామారావు, ఐసిపిఎస్ సాయి లక్ష్మీ, నాగమణి పాల్గొన్నారు

ప్రకృతి విధానం సాగు పైర్లు పరిశీలన

ప్రజాశక్తి-పద్మనాభం: మండలంలోని కొవ్వాడ గ్రామంలో ప్రకృతి వ్యవసాయ విధానంలో సాగుచేస్తున్న పంట పొలాలను ఎడిపిఎం ఆర్‌వి.స్వామి నాయుడు, టిఎల్ఎం గణేష్ శుక్రవారం పరిశీలించారు. బోని దుర్గారావు పొలంలో అనంతపూర్ మోడల్, ఎనీ టైమ్ మనీ పద్ధతిలో 30సెంట్లు స్థలంలో 20రకాల విత్తనాలను సాగు చేయగా, ఆయా పంటలను పరిశీలించారు. ఇటువంటి తరహా పంటల సాగుతో రైతులు తమ ఇళ్లలో ఆహారానికి లోటుందని అన్నారు.

వెంకటేశ్వర ఆలయంలో కుంకుమ పూజలు

ప్రజాశక్తి -మధురవాడ: శ్రావణ మాసం మూడవ శుక్రవారం సందర్భంగా మధురవాడ మిథిలాపురి ఉడా కాలనీ కొండపైఉన్న వెంకటేశ్వరస్వామి దేవాలయంలో ఆలయ ధర్మకర్త సాయిలీల, లక్ష్మణమూర్తి దంపతులు ఆధ్వర్యంలో ప్రధాన పూజారి సంపత్ కుమార్ ఆచార్య ఆధ్వర్యంలో 108 మంది మహిళలతో మహాలక్ష్మి అష్టోత్తర సుహాసిని కుంకుమ పూజలను నిర్వహించారు.

నేరాలు ఘోరాలు

జీవితంపై విరక్తితో వ్యక్తి ఆత్మహత్య



మృతుడు బాలాజీ(ఫైల్)

ప్రజాశక్తి -మధురవాడ: జీవితంపై విరక్తి చెంది ఓ వ్యక్తి శుక్రవారం ఆత్మహత్యకు పాల్పడినట్లు పీఎం పాలెం సీఐ వై రామకృష్ణ తెలిపారు. వివరాలివి. కొమ్మాది కూడలి కార్పెంటర్ కాలనీకి చెందిన జి.బాలాజీ(28) స్థానికంగానే ఓ డ్రైవింగ్ స్కూల్ నిర్వహిస్తున్నాడు. ఎప్పటిలానే గురువారం రాత్రి డ్రైవింగ్ స్కూల్‌కు వెళ్ళాడు.

శుక్రవారం వేకువజామున కుటుంబ సభ్యులు ఫోన్ చేసినా, ఎత్తకపోవడంతో డ్రైవింగ్ స్కూల్ ఆఫీసుకు వెళ్లగా, అక్కడ ఫ్యాన్ హుక్కుకు ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. మృతుడు అవివాహితుడు. తండ్రి తిరుపతిరావు ఫిర్యాదు మేరకు హెచ్‌సి శ్రీనివాస్ కేసు నమోదు చేశారు. సంఘటనాస్థలిలో తనకు బతకడం ఇష్టం లేదని, అందుకే చనిపోతున్నట్లు లెటర్ రాసి పెట్టినట్లు పోలీసులు తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో మహిళ దుర్మరణం

ప్రజాశక్తి-చోడవరం : మండలంలో రేవళ్ల గ్రామం వద్ద శుక్రవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో కె.కోటపాడు గ్రామానికి చెందిన వేచలపు లక్ష్మి (56) అనే మహిళ దుర్మరణం చెందారు. పోలీసుల కథనం ప్రకారం... లక్ష్మి, తన భర్త గోవిందరావుతో కలిసి స్కూటీపై చోడవరం నుండి కె.కోటపాడు వెళుతుండగా రాయిలోడుతో చోడవరం వైపు వస్తున్న ట్రాక్టర్ అతివేగంగా వచ్చి వారి ఢీకొట్టింది. దీంతో స్కూటీకి ట్రాక్టర్ తొట్టె తగిలి స్కూటీ పడిపోవడంతో తొట్టి వెనుక చక్రాలు లక్ష్మి తలపై నుండి వెళ్లాయి. దీంతో ఆమె అక్కడికక్కడే మతి చెందింది. భర్త ఇచ్చిన ఫిర్యాదు మేరకు స్థానిక సీఐ బి శ్రీనివాసరావు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

ముగిసిన క్రికెట్ టోర్నమెంట్

ప్రజాశక్తి -భీమునిపట్నం : జివిఎంసి నాలుగో వార్డు మంగామారి పేట గోకార్డింగ్ గ్రౌండ్‌లో జన సేన పవర్ లీగ్ క్రికెట్ టోర్నమెంట్ శుక్రవారంతో ముగిసింది. జన సేన అధినేత పవన్ కల్యాణ్ పుట్టిన రోజు సందర్భంగా వారం రోజులుగా నియోజక వర్గ స్థాయి క్రికెట్ పోటీలు జరిగాయి. శుక్రవారం జరిగిన ఫైనల్ పోటీలో ఆనందపురం జట్టును ఓడించి, జివిఎంసి నాలుగోవార్డు జట్టు విజేతగా నిలిచి ట్రోఫీని అందుకుంది. మధురవాడ బిల్డర్స్ అసోసియేషన్ అధ్యక్షులు టోర్నమెంట్ నిర్వాహక కమిటీ చైర్మన్, జనసేన జిల్లా నాయకులు శ్రీధర్ ఆర్థిక సహకారంతో టోర్నమెంట్ నిర్వహించారు

విజేత నాల్గో వార్డు జట్టుకు రూ 20 వేలు, రన్నరప్ ఆనందపురానికి రూ 10 వేలు నగదు తో పాటు ట్రోఫీని పార్టీ నియోజక వర్గ ఇంఛార్జి పంచకర్ల సందీప్ అందజేశారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు ఇఎన్ఎస్ చంద్రరావు, కృష్ణయ్య, శ్రీనివాస్, కెప్టెన్లు బాలు, సురేష్ పాల్గొన్నారు

గణపతి ఉత్సవాలకు ముహూర్తపు రాట

ప్రజాశక్తి-సీతమ్మధార : జివిఎంసి 25వ వార్డు సీతమ్మపేటలో దుర్గా గణపతి నవరాత్రి మహోత్సవాలకు వార్డు కార్పొరేటర్, జివిఎంసి స్టాండింగ్ కమిటీ మాజీ సభ్యులు సారిపిల్లి గోవింద్ ఆద్వర్యంలో ఉత్సవరాట కార్యక్రమం వేశారు. కార్యక్రమంలో దేవాదాయ ధర్మదాయ శాఖ ఇఒ, దుర్గా గణపతి ఆలయ కమిటీ సభ్యులు భక్తులు,మహిళలు పాల్గొన్నారు.

'భెల్' ఎన్నికల్లో విజయం సాధించిన యునైటెడ్ ఫ్రంట్‌కు అభినందన

ప్రజాశక్తి- గాజువాక : భెల్ గుర్తింపు సంఘం ఎన్నికల్లో విజయం సాధించిన యునైటెడ్ ఫ్రంట్‌కు భెల్ సిఐటియు ప్రధాన కార్యదర్శి జిటివి.ప్రకాశ్ అభినందనలు తెలిపారు. ఎన్నికల సందర్భంగా ప్రకటించిన మ్యానిఫెస్టోలోని అంశాలు కార్మికులకు 8గంటల పని, రెండు పంచింగులు ఎత్తివేత, ఇతర హామీలను నెరవేర్చాలని సూచించారు.

భెల్ ఉద్యోగులు, కార్మికుల ప్రయోజనాలను కాంక్షిస్తూ చేపట్టే కార్యక్రమాలు, సమస్యల పరిష్కారానికి తమ మద్దతు ఎల్లపుడూ ఉంటుందని, అదే సమయంలో సమస్యలను పరిష్కరించకుంటే ప్రశ్నిస్తామని, ఆందోళన చేస్తామన్నారు.

తొలగించిన కార్మికులను బేషరతుగా విధుల్లోకి...

చర్చల తీర్మాన పత్రాలను కార్మికులకు అందజేసిన ఆర్‌డిఒ



దీక్ష శిబిరంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే నాగిరెడ్డి

ప్రజాశక్తి -గాజువాక: అదాని గంగవరం పోర్టులో తొలగించి, విచారణలో ఉన్న ఐదుగురు కార్మికులను బేషరతుగా ఉద్యోగంలోకి తీసుకుంటామని ఆర్‌డిఒహుస్సేన్ బాబు తెలిపారు. గురువారం కలెక్టరేట్‌లో మంత్రి గుడివాడ అమర్‌నాథ్, జిల్లా కలెక్టర్ మల్లికార్జున్, స్థానిక ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి సమక్షంలో అఖిలపక్ష పార్టీలు, కార్మిక సంఘాలతో పోర్టు యాజమాన్యం ప్రతినిధులు సంప్రదింపులు నిర్వహించి, అంగీకారానికి వచ్చిన నేపథ్యంలో వాటిని సంబంధించిన మినిట్స్‌ను శుక్రవారం ఎమ్మెల్యే నాగిరెడ్డి సమక్షంలో దీక్ష శిబిరానికి వచ్చి గంగవరం పోర్టు కార్మికులకు అందజేసి వివరించారు. ఉద్యమసమయంలో జులై 22వరకు కార్మికుల వేతనాన్ని అదానీ యాజమాన్యం చెల్లించనుండగా, మిగిలిన రోజుల వేతనాన్ని ఎమ్మెల్యే చెల్లించేందుకు ఒప్పందం కుదిరిందన్నారు. 2024 ఏప్రిల్ వేతనంతో ఇస్తున్న జనరల్ ఇంక్రిమెంట్‌తో పాటు మరో రూ.1500 అదనంగా చెల్లిస్తారని, ప్రతి ఉద్యోగికి రూ.పదివేల చొప్పున బోనస్, ప్రమాదవశాత్తు మరణించిన కార్మికుల కుటుంబానికి రూ.25 లక్షల నష్టపరిహారం, పోర్టు కార్మికులకు చెల్లిస్తామన్నారు. ప్రభుత్వ ఆరోగ్య శ్రీ ద్వారా వైద్యసేవలకు గుర్తింపు కార్డులను జారీ చేస్తామన్నారు. తొలగించిన ఐదుగురికి ప్రభుత్వ రంగంలో హౌస్ స్టోర్స్ ఉద్యోగాలు ఇప్పిస్తామన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగిరెడ్డి మాట్లాడుతూ కార్మికుల ఉద్యమానికి సంఘీభావంగా నిలిచి, ప్రభుత్వం తరపున సంప్రదింపులు జరిపి సమస్యను పరిష్కరించామన్నారు. మాజీ ఎమ్మెల్యే తిప్పల గురుమూర్తి రెడ్డి మాట్లాడుతూ, ఇకపై కార్మికులు విధులకు వెళ్లాలని, మిగతా సమస్యలను తర్వాత పరిష్కరిస్తామన్నారు.కార్పొరేటర్ దల్లి గోవిందరెడ్డి, సిపిఎం నాయకులు కెఎం శ్రీనివాసరావు మాట్లాడుతూ భవిష్యత్‌లో కార్మికులు ఇదే ఐక్యతను కొనసాగించాలని కోరారు. టిడిపి నేత ప్రసాదుల శ్రీనివాసరావు, కార్పొరేటర్ గంధం శ్రీనివాసరావు, పులి రమణారెడ్డి, కాంగ్రెస్ నేత ముత్యాల నాయుడు సిపిఐ నేత కసిరెడ్డి సత్యనారాయణ, ఇంటక్ నేత మంత్రి రాజశేఖర్,సిఐటియు నాయకులు బి జగన్ కొవిరి అప్పలరాజు,కొవిరి అవతారం చీకటి అప్పారావు, కారి గోపి, యూనియన్ ప్రధాన కార్యదర్శి లొల్లి తాతారావు, గంటిపిల్లి అమ్మోరు మాదా అప్పారావు సత్యానందం, పేర్ల నూకరాజు పాల్గొన్నారు..

గంగవరం పోర్టు కార్మికులకు నష్టం : సిఐటియు



మాట్లాడుతున్న సిఐటియు నేతలు

ప్రజాశక్తి-కలెక్టరేట్ (విశాఖ) : అదాని గంగవరం పోర్టు యాజమాన్యానికి రాష్ట్ర ప్రభుత్వం వత్తాసు పలుకుతూ, కార్మికులకు నష్టం చేయడం దుర్మార్గమని సిఐటియు విశాఖజిల్లా జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కెఎం.శ్రీనివాస్, ఆర్‌కెఎస్‌వి.కుమార్, గంగవరం పోర్టు యూనియన్ వర్కింగ్ ప్రెసిడెంట్ బి.జగన్ పేర్కొన్నారు. జగదాంబ సమీపంలోని సిఐటియు కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో వారు మాట్లాడుతూ, 62 రోజులుగా గంగవరం పోర్టు కార్మికులు ఆందోళన చేస్తున్నారన్నారు. వీరి సమస్యలపై గురువారం రాష్ట్ర మంత్రి గుడివాడ అమర్‌నాథ్, జిల్లా కలెక్టర్, పోలీస్ కమిషనర్, గాజువాక ఎమ్మెల్యే సమక్షంలో యూనియన్ కమిటీ, అఖిలపక్ష రాజకీయ పార్టీలతో కలెక్టరేట్‌లో జరిగిన చర్చల్లో అమర్‌నాథ్ పూర్తిగా అదానీ కంపెనీకి వత్తాసు పలికే విధంగా మాట్లాడారన్నారు. అదాని పోర్టు యాజమాన్యం రాకుండానే చర్చలు జరిపారని తెలిపారు. ఈ చర్చలు కార్మికులను, రాజకీయ పార్టీలను బెదిరించే విధంగా, ఇవి చివర చర్చలని తాము రూ.1500 మాత్రమే పెంచుతామని, అంతకంటే పెంచలేమని చెబుతూ, అదానికి వత్తాసు పలికే విధంగానే మంత్రి వ్యవహరించారని విమర్శించారు.

2021-22 సంవత్సరంలో అదానీ గంగవరం పోర్టుకు రూ.760 కోట్లు లాభం వచ్చిందని, దాంట్లో ఒక్క శాతం (రూ.7 కోట్ల 60 లక్షలు) కార్మికులకు కేటాయిస్తే ఒక్కొక్కరికి ప్రతి నెలా రూ.12,700 ఇప్పుడు ఇస్తున్న జీతం కంటే అదనంగా ఇవ్వొచ్చని చెప్పారు. యాజమాన్యానికి కేంద్రంలోని మోడీ, రాష్ట్రంలోని జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వాలు కొమ్ము కాస్తున్నాయని విమర్శించారు.

ఐదుగురు కార్మికులను అక్రమంగా తొలగిస్తే, వారిని తీసుకోకపోయినా యాజమాన్యానికే ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు. గతంలో తొలగించిన ఐదుగురు ఉద్యోగులను ఖచ్చితంగా విధుల్లోకి తీసుకోవాలన్నారు. వీరిని గత యాజమాన్యం తొలగించిందని, ప్రస్తుత అదానీ యాజమాన్యం కాదని, అందువల్ల వీరిని తీసుకోవడం కుదరదని చెప్పడం దుర్మార్గం అన్నారు. ప్రతిపక్ష పార్టీలు మెతక వైఖరిగా వ్యవహరిస్తున్నాయన్నారు. కార్మికుల పోరాటానికి అన్ని రాజకీయ పార్టీలు మద్దతు తెలియజేసినా, సిపిఐ, సిపిఎం రాష్ట్ర కార్యదర్శులు మాత్రమే ప్రభుత్వానికి, అదానీ యాజమాన్యానికి కార్మిక సమస్యలు పరిష్కరించాలని లేఖలు రాశాయని తెలిపారు. వైసిపి, టిడిపి, జనసేన అధినేతలు కనీసం ఒక లేఖ కూడా యాజమాన్యానికి రాయలేదని తెలిపారు. ఈ పార్టీలు ద్వంద్వ వైఖరి అవలంభిస్తున్నాయని విమర్శించారు.

26వ వార్డులో గడపగడపకూ...



సమస్యలపై ఆరా తీస్తున్న కె.కె.రాజు

ప్రజాశక్తి- సీతమ్మధార : జివిఎంసి 26వ వార్డు రామకృష్ణనగర్-2 సచివాలయం అక్కయ్యపాలెం, ఎన్‌జిఒస్ కాలనీ ప్రాంతంలో వార్డు ఇన్‌ఛార్జి పీలా వెంకటలక్ష్మి ఆధ్వర్యంలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలోఉత్తర నియోజకవర్గ వైసిపి సమన్వయకర్త, రాష్ట్ర నెడ్‌క్యాప్ చైర్మన్ కె.కె రాజు పాల్గొన్నారు. ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలుపై ఆరా, ప్రజా సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వైసిపి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. పథకాలన్నీ యథావిధిగా, సజావుగా కొనసాగాలంటే మళ్లీ జగన్మోహనరెడ్డిని ముఖ్యమంత్రిని చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ కటుమూరి సతీష్, జిల్లా యువజన విభాగం అధ్యక్షుడు అళ్లశివ గణేష్, డైరెక్టర్లు పాండవ శ్రీను, రాయుడు శ్రీను, 26వ వార్డు నాయకులు రేవాతిరావు, శేషు, రవిబాబు, బాబ్ జాన్, అనురాగ్, ఫారుఖ్, ప్రభ, రోయ్, ఫాల్, బోగవల్లి గోవింద్, కె.చిన్నా, యం.సునీల్, మువ్వల సంతోష్, రాఘవులు, వెంకటేష్, శ్రావణ్, పాల్గొన్నారు.

ఘనంగా విజయబాబు జన్మదిన వేడుకలు



జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తున్న సనపల కీర్తి


ప్రజాశక్తి- మాధవధార :ఉత్తర నియోజకవర్గ టిడిపి ఇన్‌ఛార్జి చిక్కాల విజయబాబు జన్మదిన వేడుకలు శుక్రవారం ఘనంగా జరిగాయి. విజయబాబునున 51వ వార్డు తెలుగుదేశం పార్టీ నేత సనపల కీర్తి ఘనంగా సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

టిడిపి నేతలు జయరాజ్, బొడ్డేపల్లి లలిత, మూల అప్పారావు, పేడాడ మధుసూదన్ రావు పాల్గొన్నారు.

'భవిష్యత్ గ్యారెంటీ'పై ఇంటింటా ప్రచారం

ప్రజాశక్తి - సింహాచలం: సిఎం జగన్ నేతృత్వంలోని వైసిపి నాలుగున్నరేళ్ల పాలనలో రాష్ట్రం అథోగతి పాలై, అభివృద్ధిలో ఇరవై ఏళ్ళ వెనక్కుపోయిందని మాజీ మంత్రి బండారు సత్యనారాయణమూర్తి ఆరోపించారు. శుక్రవారం బాబు ష్యూరిటీ, భవిష్యత్ గ్యారెంటీ బ్రోచర్‌ను సింహాద్రి అప్పన్న తొలి పావంచ వద్ద ఆవిష్కరించారు. 98 వ వార్డు కార్పొరేటర్ పీవీ నరసింహం ఆధ్వర్యంలో తొలి పావంచ వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. అధికధరలు, ఛార్జీల మోతతో అన్నపూర్ణ ఆంధ్రను వైసిపి ప్రభుత్వం అప్పుల పాల్జేసిందని మండిపడ్డారు. ప్రజాకంటక పాలన సాగిస్తున్న వైసిపికి రానున్న ఎన్నికల్లో ప్రజలు తగిన బుద్ధి చెపుతారని, చంద్రబాబును మళ్లీ గెలిపించి ముఖ్యమంత్రిని చేస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు.

ఆరిలోవ : 11వ వార్డు తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, ఇన్‌ఛార్జి ముగడ రాజారావు, రాగతి అచ్చుతరావు ఆధ్వర్యంలో టిడిపి మినీ మేనిఫెస్టో కరపత్రాల పంపిణీని శుక్రవారం గాంధీనగర్ ఆంజనేయ ఆలయం వద్ద తూర్పు



మేనిఫెస్టో కరపత్రాలు అందజేస్తున్న ఎమ్మెల్యే వెలగపూడి

నియోజకవర్గం ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబు ప్రారంభించారు.. పెద్ద ఎత్తున టిడిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులతో ఇంటింటికీ వెళ్లి కరపత్రాలను పంపిణీ చేసి. అవగాహన కల్పించారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు ఒమ్మి అప్పలరాజు, మూది అప్పారావు, కృష్ణంరాజు, రేఖా జ్యోతి, నమ్మి గణేష్ పాల్గొన్నారు.

డంపింగ్ యార్డ్ ఎత్తేయాలని ధర్నా

ప్రజాశక్తి -గాజువాక: గంగవరం పోర్టు కాలుష్యం నివారణ చేపట్టాలని, డంపింగ్ యార్డ్ ఎత్తివేయాలని గాంధీనగర్ సచివాలయం సిపిఎం నాయకులు ధర్నా నిర్వహించారు. గాంధీనగర్ టు దిబ్బపాలెం శ్రీనగర్ కాలనీ అరుణోదయ కాలనీ జోగవాని పాలెం ,సాయిరాం నగర్ హైస్కూల్ రోడ్డు కాలనీ సింహగిరి కాలనీ అప్పన కాలనీ అక్కిరెడ్డిపాలెం సచివాలయం దగ్గర ధర్నా చేశారు సిపిఎం జోన్ కార్యదర్శి ఎం రాంబాబు, జోగవానిపాలెం కార్యదర్శి పి స్వామినగర్ స్వతంత్ర నగర్ కార్యదర్శి డి రమణ, జోన్ కమిటీ సభ్యులు ఏ లోకేష్, డి అప్పారావు, జి లక్ష్మి, బి శ్రీను, పి నాగేశ్వరరావు, ఎం శ్రీదేవి, బి గంగాధర్, కె.సంతోషం, కె.కిరీటం యువిఎస్ వర్మ, మీరాబాయి రాజారావు , వై లక్ష్మణ్ పాల్గొన్నారు.

వృద్ధులకు వస్త్రాలు, పండ్లు పంపిణీ



వస్త్రాలు , పండ్లు పంపిణీ చేస్తున్న శ్రీధర్

ప్రజాశక్తి- వేపగుంట : నగర డిప్యూటీ మేయర్ జియ్యాని శ్రీధర్ జన్మదినాన్ని పురస్కరించుకుని శనివారం పట్టాభి గార్డెన్స్ వానప్రస్థ వృద్ధాశ్రమం వృద్ధులకు చీరలు, పండ్లు పంపిణీ చేశారు.

అనంతరం వృద్ధులకు ఆహారాన్ని అందించి, వారితో కలిసి భోజనం చేశారు. వృద్ధుల ఆలనాపాలన చూస్తూ, వారి అవసరాలకు తగ్గట్టుగా సంరక్షిస్తున్న వానప్రస్థ ఆశ్రమ నిర్వాహకులు నివాస్‌ను ప్రత్యేకంగా అభినందించారు. కార్యక్రమంలో జియ్యాని విజయ్, జియ్యాని మారుతి, వేదుల్ల శ్రీనివాసరావు, కంచిపాటి వెంకటరమణ, కిరణ్ కుమార్ పాల్గొన్నారు.

నిరంతర సాధనతోనే పోటీ పరీక్షల్లో విజయం



మాట్లాడుతున్న యుపిఎస్‌సి విజేత రాణి సుస్మిత

ప్రజాశక్తి- మధురవాడ : నిరంతర సాధన, ప్రణాళికాయుతంగా లక్ష్యాన్ని చేరడం ద్వారా పోటీ పరీక్షలలో విజయం సాధించవచ్చునని 2022 పబ్లిక్ సర్వీస్ కమిషన్ టాప్ ర్యాంకర్, విజయవాడ డిప్యూటీ కలెక్టర్, యుపిఎస్‌సి విజేత డాక్టర్ రాణి సుస్మిత అన్నారు. శుక్రవారం గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం కెరీర్ గైడెన్స్ సెంటర్‌లో నిర్వహించిన కార్యక్రమంలో మాట్లాడుతూ, .ప్రతి విద్యార్థికి జీవితంలో ఏదైనా సాధించాలన్న లక్ష్యం ఉండాలని అది సాధించడానికి ప్రణాళికాయుత కషి జరపాలని సూచించారు. సివిల్ సర్వీస్ వంటి అత్యున్నత పోటీ పరీక్షల్లో విజయం సాధించడానికి నిరంతర సాధనే కీలకమన్నారు వ్యక్తిగత ప్రతిభను గుర్తించి వెలికితీసుకొచ్చే బాధ్యత ఎవరికి వారే తీసుకోవాలన్నారు. సివిల్స్, ఇతరత్రా పోటీ పరీక్షలలో విజయానికి విషయపరిజ్ఞానంతో పాటు సందర్భోచితంగా విశ్లేషణాత్మకంగా ఆలోచించడం నేర్చుకోవాలన్నారు. విద్యార్థులు తాము ఎంచుకున్న సబ్జెక్టులో లోతైన పరిజ్ఞానాన్ని పెంచుకోవడం, ప్రణాళికాయుతంగా అధ్యయనం చేయడం, లక్ష్యసాధనకు నిరంతర కషి చేయడం ద్వారా ఏ రంగంలో అయినా రాణించడానికి దోహదపడుతుందన్నారు.. కార్యక్రమంలో గీతం కెరీర్ గైడెన్స్ సెంటర్ అదర్ కెరీర్ అప్షన్స్ డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ బి.రవికాంత్ పాల్గొన్నారు. విద్యార్థుల సందేహాలను నివృత్తి చేసి, ప్రశ్నలకు సమాధానమిచ్చారు.

నేడు రక్తదాన శిబిరాలు

ప్రజాశక్తి -మధురవాడ: జనసేనాని పవన్ కల్యాణ్ జన్మదినాన్ని పురస్కరించుకుని ఈనెల 2న శనివారం ఎండాడలోని పార్టీ కార్యాలయంలో రక్తదాన శిబిరం నిర్వహిస్తున్నట్లు నియోజకవర్గం ఇంచార్జ్ సందీప్ పంచకర్ల తెలిపారు. . విజయశ్రీ రక్తనిధి సౌజన్యంతో శిబిరం నిర్వహించనున్నామని, దాతలు స్వచ్ఛందంగా వచ్చి రక్తదానం చేయాలని సీనియర్ నేత శాఖరి శ్రీనుబాబు తెలిపారు.

ఆనందపురం : జనసేన అధినేత పవన్ జన్మదినం సందర్భంగా ఆనందపురం జంక్షన్ జనసేన కార్యాలయంలో విజయశ్రీ బ్లడ్‌బ్యాంకు సౌజన్యంతో శనివారం మెగా రక్తదాన శిబిరం నిర్వహిస్తున్నట్లు డాక్టర్ సందీప్ పంచకర్ల తెలిపారు. ఉదయం 9 గంటలకు పార్టీ కేడరంతా కార్యాలయానికి రావాలని కోరారు. కార్యక్రమాలను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

నిరుద్యోగం, అధిక ధరలు, విద్యుత్ భారాలపై

సిపిఎం ఆధ్వర్యాన నిరసనలు



రాంబిల్లి మండలంలో..



పెందుర్తి మండల పరిధిలో...



కంచరపాలెం పరిధిలో...



పరవాడలో అధిక విద్యుత్ బిల్లులు దగ్ధం చేస్తున్న లోకనాథం తదితరులు

ప్రజాశక్తి- విలేకర్ల బృందం

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ, అధిక ధరలు, విద్యుత్ ఛార్జీల భారాలను రద్దు చేయాలని, నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పించాలని కోరుతూ సిపిఎం రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు శుక్రవారం అనకాపల్లి, విశాఖ జిల్లాలోని పలు గ్రామ/ వార్డు సచివాలయాల వద్ద ధర్నాలు నిర్వహించారు. విద్యుత్ బిల్లులను దగ్ధం చేశారు. అనంతరం సచివాలయాల అధికారులకు సిపిఎం నాయకులు, ప్రజలు వినతిపత్రాలు అందజేశారు.

మునగపాక రూరల్ : మండలంలోని తోటాడ గ్రామ సచివాలయ సిబ్బందికి సిపిఎం నాయకులు వినతిపత్రం అందజేశారు. కారర్రమంలో సిపిఎం నాయకులు వివి శ్రీనివాసరావు, ఆళ్ల మహేశ్వరరావు, ఆళ్ల సూరిబాబు, కొండబాబు, రవణమ్మ పాల్గొన్నారు.

కె.కోటపాడు : మండలంలోని మండలంలోని ఎ.కోడూరు, వారాడతో పాటు 9 గ్రామ పంచాయతీల



యలమంచిలి సోమలింగపాలెంలో...

కార్యదర్శులకు సిపిఎం ఆధ్వర్యంలో వినతి పత్రాలు అందజేశారు. కార్యక్రమంలో సిపిఎం నాయకులు గండి నాయినిబాబు, ఎర్ర దేవుడు. వనము సూర్యనారాయణ, సానుభూతిపరులు పాల్గొన్నారు.

అచ్యుతాపురం : మండలంలో పూడిమడక, చౌడపల్లి, కొండకర్ల, హరిపాలెం, తిమ్మరాజుపేట గ్రామ సచివాలయాల కార్యదర్శులకు సిపిఎం నాయకులు వినతి పత్రాలు అందజేశారు. కార్యక్రమంలో సిపిఎం నాయకులు ఆర్.రాము, కర్రి అప్పారావు, కె.సోము నాయుడు, చోడిపల్లి అప్పారావు, బుద్ధ రంగారావు, ఆర్.లక్ష్మి, రాంబాబు, చేపల తాతయ్య, ఎస్.రామునాయుడు పాల్గొన్నారు.

రాంబిల్లి : మండలంలో పంచదార్ల, రాంబిల్లి గ్రామ సచివాలయాలు వద్ద సిపిఎం నాయకులు ధర్నాలు నిర్వహించి, సచివాలయ సిబ్బందికి వినతులు అందించారు. కార్యక్రమంలో సిపిఎం నాయకులు జి.దేముడు నాయుడు, రుత్తల రాంబాబు, సిహెచ్.రామకృష్ణ, సిహెచ్.శివాజీ, ఎన్.నారాయణరావు, వై.రాము, లక్ష్మీనారాయణ, ఎస్.రాంబాబు, గణేష్, అప్పలనాయుడు, నాగేశ్వరరావు, కార్మికులు పాల్గొన్నారు.

అనకాపల్లి : జివిఎంసి అనకాపల్లి జోనల్ పరిధిలోని గవరపాలెం వార్డు సచివాలయం వద్ద ధర్నా నిర్వహించి వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో సిపిఎం నాయకులు ఎ.బాలకృష్ణ, తేలయ్యబాబు, గంటా శ్రీరామ్, పెంటకోట శ్రీనివాసరావు, ఆర్.శంకరరావు, బి.నూకప్పారావు, వరలక్ష్మి, సుభాషిణి పాల్గొన్నారు.

యలమంచిలి : మున్సిపల్ పరిధి సోమలింగపాలెం వార్డు సచివాలయ కార్యదర్శికి సిపిఎం నాయకులు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో సిపిఎం నాయకులు కర్రి అప్పారావు, బుద్ధ రంగారావు, యల్లపు నూకినాయుడు పాల్గొన్నారు.

నక్కపల్లి : మండలంలో రాజయ్యపేట, అమలాపురం, చందనాడ, బంగారమ్మపేట గ్రామ సచివాలయాలలో సచివాలయ ఉద్యోగులకు సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం.అప్పలరాజు ఆధ్వర్యంలో వినతి పత్రాలు అందజేశారు. కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి ఎం.రాజేష్, నాయకులు బి.రాము, ఎం.మహేష్ బాబు, బి.అప్పలరాజు, జీ.రమణ, పి.వెంకన్న పాల్గొన్నారు.



అచ్యుతాపురం మండలం కొండకర్లలో...

కోటవురట్ల : మండలంలోని సచివాలయాల్లో ఈఓ పీఆర్డి సుబ్రహ్మణ్యం, కార్యదర్శులకు సిపిఎం నేతలు వినతి పత్రాలు అందజేశారు. కార్యక్రమంలో సిపిఎం నాయకులు డేవిడ్‌రాజు, వెంకటస్వామి పాల్గొన్నారు.


ఆరిలోవ : ఆరిలోవ బిఎన్ఆర్ నగర్, వివేకానంద నగర్, సుందర్ నగర్ ప్రాంతాల్లో సిపిఎం ఆధ్వర్యంలో స్థానిక ప్రజలతో కలిసి విద్యుత్ బిల్లులు దహనం చేశారు. ఈ సందర్భంగా సిపిఎం విశాఖ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఆర్‌కెఎస్‌వి కుమార్ మాట్లాడుతూ, రూ.450 ఉన్న వంటగ్యాస్ సిలెండర్‌ఉ రూ1150 చేసిన మోడీ ప్రభుత్వం, రూ.200 తగ్గించి ఎన్నికల్లో లబ్ధికి మభ్యపెట్టాలని చూస్తోందన్నారు. అలాగైతే పెట్రోల్ ,డీజిల్ ధరలు ఎందుకు తగ్గించలేదని ప్రశ్నించారు. కార్యక్రమంలో సిపిఎం నేతలు వి.నరేంద్రకుమార్, పి.శంకరరావు, నాగరాజు, ఎస్.రంగమ్మ, వై.అప్పారావు, కాంతం పాల్గొన్నారు.

మాధవధార : కంచరపాలెం మెట్టు, మళ్లసూరి వీధి, సిద్ధార్థ నగర్, సుభాష్ నగర్ సచివాలయాలు వద్ద సిపిఎం ఆధ్వర్యాన నిరసన చేపట్టారు. విద్యుత్ బిల్లులను దగ్ధం చేశారు. సంతకాలతో కూడిన వినతి పత్రాలు సచివాలయం అడ్మిన్‌కు అందజేశారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బి.పద్మ, జోన్ కార్యదర్శి బొట్టా. ఈశ్వరమ్మ, జోన్ నాయకులు ఒ. అప్పారావు ఎం.ఈశ్వరరావు, ఎ.పుష్పాంజలి సాహు, ఎస్. సోమేశ్వరరావు పాల్గొన్నారు

గాజువాక. : 76వ వార్డు గాంధీనగర్ సచివాలయం దగ్గర సిపిఎం ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. సిపిఎం నాయకులు రాంబాబు ,రమణ, లక్ష్మీ ,శ్రీదేవి, మరియు స్వతంత్ర నగర్, రామచంద్ర నగర్ ప్రజలు పాల్గొన్నారు.

తగరపువలస: ధరాభారాన్ని నిరసిస్తూ సిపిఎం నాయకులు ఆర్ఎస్ఎన్ మూర్తి, రవ్వ నరసింగరావు ఆధ్వర్యంలో పలు ప్రాంతాల్లో సంతకాల సేకరణ చేపట్టిన ప్రతులను చిట్టివలస ఫుట్‌బాల్ గ్రౌండ్‌లో ఉన్న వార్డు సచివాలయ పరిపాలనా విభాగం అధికారికి అందజేశారు.

పెందుర్తి : 97వ వార్డు సుజాతనగర్, 95వ వార్డు పరిధి పాపురాజుపాలెం, 94వ వార్డు అప్పలనరసయ్య



భీమిలి మండలం చిట్టివలసలో...

కాలనీ సచివాలయాల వద్ద నిరసన చేపట్టారు. సిపిఎం జోన్ కార్యదర్శి బి.రమణి, ఎస్‌వి అప్పారావు, సిఐటియు నాయకులు అప్పలనాయుడు, ఐద్వా నాయకులు రజని పాల్గొన్నారు.

ములగాడ : జివిఎంసి 58వ వార్డు గుల్లలపాలెం 59వ వార్డు నెహ్రూనగర్, 61వవార్డు మల్కాపురం, 62వవార్డు దుర్గానగర్, ఎఎస్ఆర్ కాలనీ సచివాలయాల వద్ద నిరసన చేపట్టారు. సిపిఎం మల్కాపురం జోన్ కార్యదర్శి పి.పైడిరాజు, నాయకులు ఆర్.లక్ష్మణమూర్తి, కె.నూకరాజు బి.తాతాజీ, హుస్సేన్ గంగాధర్, రాజేష్, శ్రీను కె.రమణ ,లోకేష్ మురళీ వెంకటేష్ ,బంగార్రాజు, బి.మమత కృష్ణవేణి ఆర్ విమల ఎన్ ఉమావరలక్ష్మి గురులక్ష్మి సుశీల ఇ.మణి కె.లక్ష్మి ఊర్వశమ్మ దుర్గా లలిత పాల్గొన్నారు.

మధురవాడ : సిపిఎం సమరభేరిలో సేకరించిన సంతకాలతో కూడిన వినతిపత్రాలను 67, 75 వార్డుల సచివాలయాలలో అందజేశారు. సిపిఎం జోన్ నాయకులు పి రాజుకుమార్, బి.భారతి ఎం కనకరత్నం, జి.చిన్న, వి.సంధ్య, కె.సుజాత, నాగమణి పాల్గొన్నారు.

విశాఖ కలెక్టరేట్ : సిపిఎం జగదాంబ జోన్ కమిటీ ఆధ్వర్యాన వెంకటేశ్వర థియేటర్ వద్ద ఉన్న సచివాలయాల ఎదుట భారీ విద్యుత్ బిల్లుతో వినూత్న నిరసన తెలిపారు. భారీగా వచ్చిన విద్యుత్ బిల్లులను దగ్ధం చేశారు. కార్యక్రమంలో సిపిఎం విశాఖ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఆర్‌కెఎస్‌వి.కుమార్, జోన్ నాయకులు ఎం.సుబ్బారావు, నాయకులు వై.రాజు, కె.వరలక్ష్మి, కె.మణి, కెవిపి చంద్రమౌళి,కె.సంతోష్ కుమార్, కె.చంద్రశేఖర్, ఎం.ఈశ్వరరావు పాల్గొన్నారు. సింగ్ హోటల్ జంక్షన్‌లో విద్యుత్ బిల్లులను దగ్ధం చేశారు. కార్యక్రమంలో నాయకులు కె.నర్సింగరావు, సింగనాయుడు, భవన నిర్మాణ కార్మికులు పాల్గొన్నారు.


పోరాటాలు ఉధృతం

సిపిఎం అనకాపల్లి జిల్లా కార్యదర్శి లోకనాథం

పరవాడ : కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలపై పోరాటాలు ఉధృతం చేస్తామని సిపిఎం అనకాపల్లి జిల్లా కార్యదర్శి కె.లోకనాథం హెచ్చరించారు. సిపిఎం సమరభేరి కార్యక్రమంలో భాగంగా పరవాడ మండలం దేశపాత్రునిపాలెం సచివాలయం వద్ద శుక్రవారం ధర్నా నిర్వహించారు. డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని సచివాలయం కార్యదర్శికి అందజేశారు. విద్యుత్ ఛార్జీల ధరలతో ఉన్న బిల్లులను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా లోకనాథం మాట్లాడుతూ పెరిగిన నిత్యావసరాల ధరలు, విద్యుత్ భారాలతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. జగన్ ప్రభుత్వం 7 సార్లు విద్యుత్ ఛార్జీలు పెంచిందని, ట్రూఅప్, ఫ్యూయల్ సర్‌ఛార్జి పేరుతో ఎప్పుడో వాడుకున్న విద్యుత్‌కు ఇప్పుడు భారాలు వేస్తుందని తెలిపారు. నిత్యావసరాల ధరలు 40శాతం వరకు పెరిగాయన్నారు. ఏడాదికి రెండు కోట్ల ఉద్యోగాలు కల్పిస్తామన్న మోడీ, కేంద్రం ప్రభుత్వ శాఖల్లో లక్షలాది పోస్టులు ఖాళీగా ఉన్నా భర్తీ చేయడం లేదన్నారు. ప్రతి ఏడాది జాబ్ కేలండర్ విడుదల, పరిశ్రమల్లో స్థానిక నిర్వాసితులకు 75శాతం ఉపాధి హామీలను జగన్ ప్రభుత్వం గాలికొదిలేదన్నారు. కార్యక్రమంలో సిపిఎం నాయకులు వివి.రమణ, పి.మాణిక్యం, పిడి నాయుడు, గనిశెట్టి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

ధరలు అదుపు చేయాలి : జగ్గునాయుడు

ఎంవిపి కాలనీ : కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ధరలను అదుపు చేయకపోతే పోరాటాన్ని ఉధృతం చేస్తామని సిపిఎం విశాఖ జిల్లా కార్యదర్శి ఎం.జగ్గునాయుడు హెచ్చరించారు. పిఠాపురం కాలనీ సచివాలయం ఎదుట శుక్రవారం సిపిఎం నిరసన కార్యక్రమం చేపట్టింది. అనంతరం కరెంట్ బిల్లులు దగ్ధం చేశారు. ఈ సందర్భంగా జగ్గునాయుడు మాట్లాడుతూ, కేంద్రంలోని బిజెపి, వైసిపి ప్రభుత్వాలు ధరలు తగ్గిస్తామని అధికారాన్ని చేపట్టి ప్రజలను నట్టేట ముంచాయని విమర్శించారు. బిజెపి, వైసిపి ప్రభుత్వాలు పెంచిన కరెంట్ చార్జీలు రద్దు చేయాలని డిమాండ్ చేశారు. మోడీ, జగన్ ప్రభుత్వాలు కేవలం అదానీ, అంబానీ లాభలే పరమావధిగా పరిపాలన సాగిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు పి.మణి, నాయకులు కుమారి, చంటి, వెంకటరావు, అప్పారావు, ప్రదీప్, సింహాచలం, నాయుడు, శ్రీను, విజయ, తదితరులు పాల్గొన్నారు.



మునగపాక మండలం తోటాడలో..



అనకాపల్లి గవరపాలెంలో..



ఆరిలోవ పరిధిలో...



మల్కాపురం పరిధిలో...

విద్యుత్ కోతలతో ఇబ్బందులు

ప్రజాశక్తి - యలమంచిలి : సెప్టెంబరు నెలలో అడుగుపెట్టినా వాతావరణం వేసవిని తలపిస్తోంది. బయటకు వస్తే ఎండ వేడి, ఇంట్లో ఉంటే విద్యుత్ కోతలు. ఎండ, ఉక్కపోతలతో ప్రజలు సతమౌతున్నారు. విద్యుత్ సరఫరా అంతరాయం గురించి మున్సిపాలిటీ, మండల సమావేశాల్లో చర్చకు వచ్చినప్పటికీ విద్యుత్ అధికార్ల నుంచి సరైన వివరణ రాలేదు. విద్యుత్ కోతలపై విద్యుత్ సబ్‌స్టేషన్ అధికారులను వివరణ కోరేందుకు శుక్రవారం విలేకర్లు వెళ్లగా అక్కడ అధికార్లు ఎవరూ లేరు. అసిస్టెంట్ ఇంజనీరు కనకరాజును ఫోన్‌లో వివరణ కోరగా కార్యాలయానికి వస్తున్నానని చెప్పారు. కానీ ఆ తర్వాత అందుబాటులో లేకుండా పోయారు. విద్యుత్ సబ్ స్టేషన్‌లో ఎవర్ని ప్రశ్నించినా నోరుమెదప లేదు. విద్యుత్ కోతలతో ప్రజలతో పాటు జెరాక్సు, ఐస్‌క్రీమ్, సీతల పానీయాలు, ఫ్లోర్ మిల్లులు, దుకాణాలు నడుపుకుంటూ జీవనం సాగిస్తున్న చిన్న చిన్న వ్యాపారులు కూడా నష్టాల పాలవుతున్నారు. అదనపు ఛార్టీల పేరిట విద్యుత్ ఛార్జీలు విపరీతంగా పెరిగినప్పటికీ, నాణ్యమైన విద్యుత్ అందించడంలో ప్రభుత్వం విఫలమైందన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. వర్షాలు లేక విద్యుత్ వాడకం అనుకున్నదానికంటే ఎక్కువ వినియోగం జరుగుతుండడంతో ఎమర్జన్సీ రిలీఫ్ పేరిట విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నారు. ఎప్పుడు నిలిపి వేస్తున్నారన్న సంగతిపై ముందుస్తు సమాచారం ఉండదని విద్యుత్ సబ్‌స్టేషన్ సిబ్బంది అనధికారికంగా చెబుతున్నారు. విద్యుత్ కొరత ఏర్పడితే విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్న సమయం ముందస్తుగా ప్రకటిస్తే ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసుకుంటామని వినియోగదారులు అంటున్నారు. ఇప్పటికైన విద్యుత్ అంతరాయం జరిగే సమయాలు ముందుగా ప్రకటించాలని కోరుతున్నారు.

అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు వేగవంతం

జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి పీడిక రాజన్న దొర



సమావేశంలో పాల్గొన్న జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి రాజన్నదొర

ప్రజాశక్తి- అనకాపల్లి

ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు వేగంగా పూర్తి చేయాలని జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి పీడిక రాజన్న దొర అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన పెందుర్తి నియోజకవర్గ సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో చేపట్టిన అభివృద్ధి పనులను సమీక్షించి అవసరమైతే సమస్యలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్తామన్నారు. జిల్లా కలెక్టర్ రవి పట్టన్ శెట్టి మాట్లాడుతూ వివిధ శాఖల అధికారులు వారి ప్రోగ్రెస్ తెలియజేస్తూ ఏమైనా సమస్యలు ఉంటే చెప్పాలన్నారు. పెందుర్తి శాసనసభ్యులు ఏ.అదీప్ రాజ్ మాట్లాడుతూ ప్రభుత్వ ప్రాధాన్యత పనులన్నీ నిర్ణీత సమయంలోగా పూర్తి చేయాలన్నారు. సబ్బవరం, పరవాడ మండలాల్లో చేపట్టిన జగనన్న కాలనీలో ఇళ్ల నిర్మాణం, తాగునీటి సరఫరా, రోడ్లపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా సమీక్షించారు. ఇండ్ల నిర్మాణంలో కొన్నిచోట్ల కోర్టు కేసులు ఉన్నందున జాప్యం జరుగుతున్నట్లు అధికారులు చెప్పారు. సబ్బవరం మండలంలో క్రైస్తవుల స్మశానం కొరకు తగిన స్థలాన్ని వేగంగా కేటాయించాలని ఎమ్మెల్యే కోరారు. కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ఎం.జాహ్నవి, డిఆర్‌ఓ ఎస్‌డి అనిత, సిపిఒ జి.రామారావు, ఆర్డీవో ఏ.చిన్నికృష్ణ, డ్వామా పిడి సందీప్, డీఎఫ్ఓ జి.లక్ష్మణ్, జిల్లా ఉద్యానవన శాఖ అధికారి ప్రభాకర్ రావు, జిల్లా అధికారులు, జడ్పిటిసి, ఎంపీటీసీలు పాల్గొన్నారు.



చంద్రబాబుకు పుష్పగుచ్ఛం ఇస్తున్న నాగజగదీష్

చంద్రబాబును కలిసిన నాగజగదీష్

ప్రజాశక్తి- అనకాపల్లి : తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో శుక్రవారం అనకాపల్లి నియోజకవర్గం సమావేశం నిర్వహించగా, పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడుకు టిడిపి అనకాపల్లి జిల్లా అధ్యక్షులు బుద్ద నాగ జగదీశ్వరరావు పుష్ప గుచ్ఛం అందజేశారు. అనంతరం అనకాపల్లి నియోజకవర్గం పార్టీ నాయకులతో సమావేశం నిర్వహించారు.

అనకాపల్లిని కరువు జిల్లాగా ప్రకటించాలి

ప్రజాశక్తి-అనకాపల్లి : జిల్లాలో తీవ్ర వర్షాభావ పరిస్థితులను నెలకొన్న నేపథ్యంలో అనకాపల్లి జిల్లాను కరువు జిల్లాగా ప్రకటించాలని సిపిఐ అనకాపల్లి జోన్ కార్యదర్శి వైఎన్ భద్రం డిమాండ్ చేశారు. స్థానిక సిపిఐ కార్యాలయంలో శుక్రవారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ నీరు లేక నారుమడులు సైతం పూర్తిగా ఎండిపోయాయని, ఇకపై వర్షం వచ్చినా వరి నాట్లు వేసే పరిస్థితి లేదని ఆందోళన వ్యక్తం చేశారు. అధిక పెట్టుబడులు పెట్టిన రైతులు తీవ్రంగా నష్టపోయారని వెంటనే అనకాపల్లి జిల్లాను కరువు జిల్లాగా ప్రకటించాలని కోరారు. బ్యాంకు ద్వారా రైతులకు వడ్డీ లేనిరుణాలు ఇప్పించాలన్నారు. ఈ సమావేశంలో నాయకులు తాకాశి వెంకటేశ్వరరావు, శ్రీరామదాసు అబ్బులు, కోరిబిల్లి శంకర్రావు, మత్తుర్తి సూరిబాబు పాల్గొన్నారు.

డైట్‌లో ప్రథమ సంవత్సరం తరగతుల ప్రారంభం

ప్రజాశక్తి-అనకాపల్లి : స్థానిక డైట్ ఇంజనీరింగ్ కాలేజీలో మొదటి సంవత్సరం తరగతులు శుక్రవారం ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా తల్లిదండ్రులు, విద్యార్థులకు ఓరియంటేషన్ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ముఖ్యఅతిథిగా హాజరైన ఇన్‌స్టిట్యూట్ చైర్మన్ దాడి రత్నాకర్ ఇన్‌స్టిట్యూట్ పురోగతి గురించి, ఇన్‌స్టిట్యూట్ ఎలాంటి అవకాశాలను అందిస్తుందో తెలియజేశారు. సమగ్రాభివృద్ధితోనే విద్యార్థి జీవితంలో పురోగమిస్తాడని, అన్ని అవకాశాలను అందిపుచ్చుకోవడంపై విద్యాసంస్థ దృష్టి పెడుతుందని తెలిపారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ డాక్టర్ ఆర్.వైకుంటరావు అసోసియేట్ డీన్ ఏ కృష్ణ నాగ్, మొదటి సంవత్సరం ఇంచార్జి, బేసిక్ సైన్సెస్ అండ్ హ్యూమానిటీస్ హెచ్‌ఓడి డాక్టర్ ప్రభాకరరావు మాట్లాడారు.

నూకాంబిక అమ్మవారికి వెండి పీటలు వితరణ

ప్రజాశక్తి- అనకాపల్లి : స్థానిక గవరపాలెం నూకాంబిక అమ్మవారి దేవస్థానంలో శ్రావణమాసం మూడవ శుక్రవారం సందర్భంగా విశాఖపట్నం వాస్తవ్యులు టి కళ్యాణ్ చక్రవర్తి కృష్ణ శ్వేత దంపతులు అమ్మవారి మూల విరాట్ విగ్రహాలు పెట్టేందుకు సుమారు రెండు లక్షల రూపాయల విలువైన వెండి పీటలను ఆలయ చైర్మన్ కొణతాల మురళీకృష్ణకు శుక్రవారం అందజేశారు. కార్యక్రమంలో ఆలయ ఈవో బండారు ప్రసాద్, సిబ్బంది పాల్గొన్నారు.

యువగళం పాదయాత్రలో శ్రీనివాసరావు

ప్రజాశక్తి-కశింకోట : టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ తూర్పు గోదావరి జిల్లాలో నిర్వహిస్తున్న యువగళం పాదయాత్రలో కశింకోట మండలం పల్లపు సోమవారం గ్రామానికి చెందిన తెలుగు రైతు కార్యదర్శి గొంతుని శ్రీనివాసరావు శుక్రవారం పాల్గొన్నారు. ఈ సందర్భంగా లోకేష్‌ను కలిసినట్లు చెప్పారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే పీలా గోవింద సత్యనారాయణ, మళ్ల సురేంద్ర పాల్గొన్నారు.



లోకేష్ పాదయాత్రలో పాల్గొన్న శ్రీనివాసరావు

అనకాపల్లి ఎమ్మెల్యే టికెట్‌కు మాదంశెట్టి వినతి

ప్రజాశక్తి- అనకాపల్లి

అనకాపల్లి ఎమ్మెల్యే టికెట్ ఇవ్వాలని జీవీఎంసీ 84వ వార్డు కార్పొరేటర్ మాదంశెట్టి చినతల్లి, రాష్ట్ర బీసీసెల్ ఉపాధ్యక్షులు మాదంశెట్టి నీలబాబు పార్టీ అధినేత చంద్రబాబుకు వినతిపత్రం అందజేశారు. పార్టీ కేంద్ర కార్యాలయంలో శుక్రవారం జరిగిన అనకాపల్లి నియోజకవర్గ సమావేశంలో చంద్రబాబును చినతల్లి, నీలబాబు కలిశారు. చినతల్లి చంద్రబాబుకి రాఖీకట్టి తిలకం దిద్ది, శుభాకాంక్షలు తెలిపారు. శాలువాతో సత్కరించి, పుష్పగుచ్ఛం, అందజేశారు. ఈ సందర్భంగా నీలబాబు చంద్రబాబుతో మాట్లాడుతూ పార్టీ స్థాపించిన దగ్గర నుండి 40 సంవత్సరాలుగా పార్టీకి, ప్రజలకు సేవలు అందిస్తున్నానని తెలిపారు. తాడి సర్పంచ్‌గా, కో-ఆపరేటివ్ బ్యాంక్ చైర్మన్‌గా, ఎంపీపీగా, జెడ్పిటిసిగా పని చేసినట్లు చెప్పారు. 2009లో శాసన మండలి అభ్యర్థిగా పోటీ చేసి స్వల్ప తేడాతో ఓటమి చెందానని, జీవీఎంసీ ఎన్నికల్లో తన సతీమణి చినతల్లి కార్పొరేటర్‌గా గెలిచారని తెలిపారు. 2009 ప్రజారాజ్యం నుండి ఆహ్వానం వచ్చినా తిరస్కరించానని, 2019లో ఎంపీ అభ్యర్థిగా పరిశీలించారని గుర్తు చేశారు. తన సేవలను, సీనియారిటీని గుర్తించి తమ సామాజిక వర్గాన్ని పరిగణనలోకి తీసుకొని వచ్చే ఎన్నికల్లో అనకాపల్లి ఎమ్మెల్యే టికెట్ ఇవ్వాలని కోరుతూ చంద్రబాబుకు బయోడేటాను అందజేశారు. దీనికి స్పందించిన చంద్రబాబు బయోగ్రఫీ, సీనియార్టీ తన దగ్గర ఉందని, తప్పకుండా న్యాయం చేస్తానని చెప్పినట్లు నీలబాబు తెలిపారు.

నేషనల్ ఫిన్ స్విమ్మింగ్ పోటీలకు 'సంస్కృతి' విద్యార్థుల ఎంపిక

ప్రజాశక్తి-పరవాడ : అండర్ వాటర్ స్పోర్ట్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో ఈ నెల 3 నుండి 5వ తేదీ వరకు పూణెలో జరుగు 3వ నేషనల్ ఫిన్ స్విమ్మింగ్ ఛాంపియన్ షిప్ పోటీలకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర జట్టుకు స్థానిక సంస్కృతి గ్లోబల్ స్కూల్ చిన్నారులు 18 మంది ఎంపికైనట్లు పాఠశాల స్పోర్ట్స్ డైరెక్టర్ జి. మధుబాబు తెలిపారు. బయో ఫిన్, మోనో ఫిన్, ఆపేనా వంటి విభాగాలకు చేతన్ శివ, కార్తీక్, జయదీప్, రణదీర్, లిఖితేష్, అభినవ్, సౌరి, తేజేష్, అశ్విన్, ధ్రువన్, మోనిష్, పూజిత్, శ్యామ్ కుమార్, గౌతమ్, నిఖిల్ ప్రకాష్, అమ్ములు పి.కీర్తి, బి.లాస్య, ఐ.శ్రీమయి, సంజనా ఎంపికైనట్లు పేర్కొన్నారు. వారిని స్కూల్ ప్రిన్సిపాల్ ఎన్.సీతాలక్ష్మి, సీఈఓ కె.నిశాంత్, కో-ఆర్డినేటర్ రామలక్ష్మి, కోచ్‌లు మనీష్, బషీర్, రాజేష్ అభినందనలు తెలిపారు. జాతీయ స్థాయిలో కూడా రాణించాలని ఆకాంక్షించారు.

రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ క్రీడలకు దుర్గాప్రసాద్ ఎంపిక

ప్రజాశక్తి-దేవరాపల్లి : విశాఖ జిల్లాలో ఆగస్టు 30వ తేదీన జరిగిన అథ్లెటిక్స్ అసోసియేషన్ క్రీడల్లో దేవరాపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థి కె.దుర్గాప్రసాద్ 800 మీటర్ల రన్నింగ్‌లో ప్రథమ స్థానం, లాంగ్ జంప్‌లో ద్వితీయ స్థానాన్ని సాధించి నెల్లూరులో జరగబోయే స్టేట్ మీట్ అథ్లెటిక్స్ పోటీలకు ఎంపికయ్యాడు. దుర్గాప్రసాద్ రాష్ట్ర స్థాయి పోటీలకు విద్యార్థి అర్హత సాధించడం పట్ల పాఠశాల పిడి బి.బాబూరావు, ఇన్‌ఛార్జి ఎంఈఓ బి.పడాలదాసు, ఉపాధ్యాయులు తల్లిదండ్రుల కమిటీ చైర్మన్, పలువురు తల్లిదండ్రులు అభినందించారు.

ప్రభుత్వ శాఖల్లో ఖాళీ పోస్టులను భర్తీ చేయాలి

ప్రజాశక్తి-దేవరాపల్లి : ఏళ్ల తరబడి ప్రభుత్వ శాఖల్లో ఖాళీ ఉన్న పోస్టులను తక్షణమే భర్తీ చేయాలని ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు వేమల కన్నబాబు డిమాండ్ చేశారు. శుక్రవారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ ప్రతి ఏడాది ఏ శాఖలో ఏ పోస్టులు ఖాళీ ఉన్నాయో జాబ్ క్యాలెండర్ విడుదల చేసి, భర్తీ చేస్తామని ఎన్నికలకు ముందు చెప్పిన చెప్పి ముఖ్యమంత్రి జగన్ యువతను మోసం చేశారన్నారు. గ్రూప్-వన్ గ్రూప్-టూ, ఉపాధ్యాయ పోస్టుల కోసం ఏళ్ల తరబడి యువత ఎదురు చూస్తుందన్నారు. గ్రామ సచివాలయ ఉద్యోగాలు 30 వేలకు పైబడి ఖాళీగా ఉన్నాయని నేటికీ భర్తీ కాలేదన్నారు. ఉద్యోగాలకు వెంటనే నోటిఫికేషన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాగేంద్ర, సంజీవ్, చైతన్య పాల్గొన్నారు.

అర్హులకు సంక్షేమ పథకాలు

ప్రజాశక్తి -కశింకోట : రాష్ట్రంలో అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందిస్తున్నట్లు రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమరనాథ్ తెలిపారు. మండల కేంద్రం కశింకోటలోని గోవిందరావుకాలనీ, కనుక మహాలక్ష్మి వీధిలో శుక్రవారం జరిగిన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో మంత్రి పాల్గొన్నారు. కార్యక్రమంలో వైసిపి జిల్లా అధికార ప్రతినిధి మళ్ళ బుల్లిబాబు, ఎంపిపి కలగా లక్ష్మి గున్నయ్య నాయుడు, వైస్ ఎంపిపి పెంటకోట జ్యోతి శ్రీనివాసరావు, సర్పంచ్ మంత్రి జయరజని, తహశీల్దార్ సత్యనారాయణ, హౌసింగ్ ఏఈ శ్రీనివాసరావు, ఎపిఓ శివ, ఎపిఎమ్ ఎమ్ శ్రీనివాసరావు, పంచాయతీ కార్యదర్శి యన్.రమేష్, సిబ్బంది పాల్గొన్నారు.

రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుకు రాంబాబు ఎంపిక



ప్రజాశక్తి-దేవరాపల్లి : ప్రతి సంవత్సరం రాష్ట్ర ప్రభుత్వం అందజేస్తున్న రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుకు ఈ ఏడాది మండలంలోని కాశీపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్న కొట్టాన రాంబాబు స్కూల్ అసిస్టెంట్ విభాగంలో ఎంపికయ్యారు. ఆయన్ను మండల విద్యాశాఖ అధికారి -1 పడాల దాసు, ఎంఈఓ- 2 ఉషారాణి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు పిబిటి.సుందరి, ఉపాధ్యాయులు, గ్రామ పెద్దలు అభినందించారు.



వినతిపత్రం అందజేస్తున్న చౌడువాడ సర్పంచ్ దాడి

చౌడువాడలో లోవోల్టేజ్ సమస్యపై వినతి

ప్రజాశక్తి- కె.కోటపాడు : మండలంలోని మేజర్ పంచాయితీ చౌడువాడ గ్రామంలో లోవోల్టేజ్ సమస్యను పరిష్కరించాలని ఆ గ్రామ సర్పంచ్, అఖిలభారత పంచాయితీ పరిషత్ రాష్ట్ర కార్యదర్శి దాడి ఎరుకు నాయుడు ఢిల్లీలోని శ్రమశక్తి భవన్లో కేంద్ర విద్యుత్ మంత్రిత్వ శాఖ సంయుక్త కార్యదర్శి డాక్టర్ డి.సాయిబాబాని గురువారం కలిసి వినత పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ గ్రామంలో పదివేల పైబలుకు జనాభా ఉన్నారని, లోవోల్టేజ్ సమస్య ఉన్నందున వారంతా నిత్యం ఇబ్బంది పడుతున్నారని తెలిపారు. విద్యుత్ సబ్ స్టేషన్‌కు నిధులు మంజూరు చేసి, నిర్మాణానికి అనుమతి పత్రం ఇవ్వాలని కోరారు. దీనికి స్పందించిన సాయిబాబా నివేదిక తెప్పించుకొని సబ్ స్టేషన్ ఏర్పాటుకు చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చినట్లు ఎరుకు నాయుడు తెలిపారు. ఆయన వెంట అఖిలభారత పంచాయితీ పరిషత్ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ జాస్తి వీరాంజనేయులు, ఉపాధ్యక్షులు ముల్లంగి రామకృష్ణారెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొత్తపు మునిరెడ్డి, సంయుక్త కార్యదర్శి జి.మాల్యాద్రి నాయుడు పాల్గొన్నారు.

పాడి రైతులకు రుణాలు

ప్రజాశక్తి-కశింకోట : జగనన్న పాల వెల్లువ ద్వారా పాడి రైతులకు రుణాలు అందజేస్తున్నామని కశింకోట, కన్నూరుపాలెం పశు వైద్య అధికారులు డాక్టర్ అల్పహన్స్ జార్జ్, డాక్టర్ దయానా తెలిపారు. మండలంలోని తాళ్లపాలెం, ఏఎస్.పేట, పేరంటాలపాలెం గ్రామంల్లో శుక్రవారం పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో జగనన్న పాలవెల్లువ పథకంలో భాగంగా రుణమేళా నిర్వహించారు. ఎంపిటిసి గణేష్, పేరంటాలపాలెం ఉప సర్పంచ్ వజ్రం నాగశ్రీను, డీసీసీబీ ప్రతినిధి నక్కా అచ్చయ్య నాయుడు, గ్రామ పంచాయతీ కార్యదర్శులు యన్.సత్యారావు, ఎమ్ వెంకట లక్ష్మి, ఆముల్ ఆర్‌పిసి బి. గీతా వాణి, జెవిఓ కరుణశ్రీ, పాడి రైతులు పాల్గొన్నారు.

కుమార్తెకు తలకొరివి పెట్టిన తల్లి

ప్రజాశక్తి-వడ్డాది : అనారోగ్యంతో మృతి చెందిన కూతురికి తల్లి తలకొరివి పెట్టిన సంఘటన శుక్రవారం బుచ్చయ్యపేట మండలం వడ్డాదిలో చోటుచేసుకుంది. సుంకర చిట్టెమ్మ ద్వితీయ కుమార్తె వెంకట శోభ నర్సుగా పని చేస్తుంది. వారం రోజులుగా అనారోగ్యంతో ఆసుపత్రిలో చికిత్స పొందుతూ గురువారం రాత్రి మృతి చెందింది. 15 ఏళ్ల క్రితం భర్త చనిపోవడంతో తన ముగ్గురు కుమార్తెలను తల్లి చిట్టెమ్మ ఉన్నతంగా చదివించింది. మొదటి కుమార్తెకు వివాహం చేయగా రెండో కుమార్తె వెంకట శోభకు కూడా వివాహం చేద్దామనుకున్న తరుణంలో ఇంతలోనే కుమార్తె మృతి చెందింది. దీంతో తల్లి, ఇతర కుటుంబ సభ్యులు కన్నీరు మున్నీరుగా విలపించారు. మగదిక్కు లేకపోవడంతో కుమార్తెకు దహన సంస్కారాలను తల్లి స్వయంగా నిర్వహించింది.

పిఎసిఎస్ మహాజన సభ

ప్రజాశక్తి-చోడవరం : మండలంలోని రాయపురాజుపేట పిఎసిఎస్ మహాజన సభ శుక్రవారం సంఘ కార్యాలయం వద్ద నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘం చైర్మన్ బొడ్డేటి సూర్యనారాయణ మాట్లాడుతూ ఏడాది కాలంలో సంఘంలో వచ్చిన లాభాలను రైతులకు డివిడెంట్ రూపంలో పంపిణీ చేయడానికి సభ ఆమోదించిందని తెలిపారు. సభ్య రైతు మరణించగా, అతడి భార్య సరగడం అన్నపూర్ణకు లక్ష రూపాయల బీమా చెక్కును అందించారు. కార్యక్రమంలో సీఈవో మల్ల సంజీవరావు, సర్పంచ్ బొడ్డేటి రామానాయుడు, సంఘం సభ్యులు కామాక నూకరాజు, బొడ్డేటి సన్యాసినాయుడు పాల్గొన్నారు.



బీమా చెక్కు అందజేస్తున్న దృశ్యం

కౌలు రైతులకు 'భరోసా' పంపిణీ



చెక్కు ఇస్తున్న కలెక్టర్

ప్రజాశక్తి-అనకాపల్లి:జిల్లాలోని 1904 మంది కౌలు రైతు కుటుంబాలకు వైఎస్ఆర్ రైతు భరోసా పథకంలో కోటి 42 లక్షల 80 వేల రూపాయలు వారి ఖాతాలలో జమ చేసినట్లు జిల్లా కలెక్టర్ రవి పట్టన్ శెట్టి తెలిపారు. శుక్రవారం ముఖ్యమంత్రి తాడేపల్లి నుండి బటన్ నొక్కి రైతు భరోసా నేరుగా రైతుల బ్యాంకు ఖాతాలలో జమ చేశారు. అనకాపల్లి జిల్లా నుండి వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ రవి పట్టన్ శెట్టి, జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ చిక్కాల రామారావు, కౌలు రైతులు పాల్గొన్నారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ 12 మంది ఉద్యాన రైతులకు మే, జూన్ నెలల్లో అధిక వర్షాలకు నష్ట పోయిన తమలపాకు, అరటి పంటలకు ఇన్పుట్ సబ్సిడీగా రూ.1,28,650 నేరుగా రైతుల ఖాతాలలో జమ చేయడం జరిగిందని చెప్పారు. అనంతరం చెక్కులను రైతులకు అందజేశారు. కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి బి.మోహనరావు, జిల్లా ఉద్యానవన శాఖ అధికారి ప్రభాకర్ రావు, వైసిపి జిల్లా అధ్యక్షులు బొడ్డేడ ప్రసాద్, కౌలు రైతులు, ఏడిఏలు పాల్గొన్నారు.

కలెక్టరేట్ (విశాఖ) :

జిల్లాలో కౌలు రైతులకు వైఎస్ఆర్ రైతు భరోసా పథకం విడుదల చేసినట్లు జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎ.మల్లికార్జున తెలిపారు. విశాఖ జిల్లాలో 28 మంది కౌలు రైతులకు రూ.7,500 చొప్పున రూ.2.10 లక్షల లబ్ధి చేకూరిందన్నారు. కౌలు రైతులకు రూ. 2.10 లక్షలు రైతు భరోసా నమూనా చెక్కును ప్రజాప్రతినిధులతో కలిసి కలెక్టర్ అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ వరుదు కల్యాణి. జాయింట్ కలెక్టర్ కెఎస్.విశ్వనాథన్ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న జిల్లా రిజిస్ట్రార్

నూతన విధానంలో రిజిస్ట్రేషన్లు

జిల్లా రిజిస్టర్ జానకి దేవి

ప్రజాశక్తి -నక్కపల్లి: ఇక నుండి కార్డ్ ప్రైమ్ 2.0 ద్వారా కొత్త సాఫ్ట్వేర్ విధానంలో భూ రిజిస్ట్రేషన్ లు జరుగుతాయని అనకాపల్లి జిల్లా రిజిస్టర్ జానకిదేవి తెలిపారు. శుక్రవారం ఆమె నక్కపల్లి సబ్ రిజిస్టర్ కార్యాలయాన్ని సందర్శించారు. రికార్డులను పరిశీలించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ, ఈనెల 15వ తేదీలోపు దశల వారీగా కార్డు ప్రైమ్ 2.0 కొత్త సాఫ్ట్వేర్ విధానాన్ని అన్ని కార్యాలయాల్లో అమలు చేయడం జరుగుతుందని, ఇందులో భాగంగా నక్కపల్లి సబ్ రిజిస్టర్ కార్యాలయంలో ఈ నెల 8వ తేదీ నుండి నూతన విధానం ద్వారా రిజిస్ట్రేషన్లు చేయనున్నట్లు తెలిపారు.ఇందుకు సంబంధించిన విధి విధానాలను తెలియజేశారు.ఈ కార్యక్రమంలో సబ్ రిజిస్టర్ గౌసియా బేగం పాల్గొన్నారు .

నేడు రక్తదాన శిబిరం

ప్రజాశక్తి-గొలుగొండ:జనసేన పార్టీ అధ్యక్షులు పవన్కళ్యాణ్ పుట్టిన రోజు సందర్భంగా ఈ నెల 2న కృష్ణదేవిపేటలో ఉదయం 10 గంటలకు జనసేన పార్టీ జెండా ఆవిష్కరణ పార్టీ కార్యాలయంతో పాటు రక్త దాన శిబిరం నిర్వహించనున్నట్లు ఆ పార్టీ గ్రామ కమిటీ నాయకులు దుంపలపూడి సహదేవుడు తెలిపారు. రక్తదానం చేసి మరొకరి ప్రాణ దాత కావాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా గాదంపాలెం గ్రామానికి చెందిన గాదం శివ హాజరవుతారన్నారు.

నూతన పింఛన్లు పంపిణీ



పంపిణీ చేస్తున్న వైసిపి నేతలు

ప్రజాశక్తి-వేపగుంట : జివిఎంసి 93వ వార్డు పరిధిలోని 489 న చివాలయంలో కొత్తగా మంజూరైన పింఛన్లను ఆరుగురు లబ్ధిదారులకు వైసిపి నేతలు కార్తీక్వర్మ, దాసరి సత్తిబాబు శుక్రవారం అందజేశారు. కార్యక్రమంలో సచివాలయ అడ్మిన్ భాలభారతి, వెల్ఫేర్ అసిస్టెంట్ లావణ్య, స్థానికుడు కిశోర్ పాల్గొన్నారు.

గోపాలపట్నం : స్థానిక కుమారి కల్యాణ మండపంలో జివిఎంసి కోఆప్షన్ సభ్యుడు బెహరా భాస్కరరావు ఆధ్వర్యంలో 89, 91,92 వార్డుల పరిధిలో కొత్తగా మంజూరైన పింఛన్లను లబ్ధిదారులకు వైసిపి పశ్చిమ నియోజకవర్గ సమన్వయకర్త ఆడారి ఆనంద్కుమార్ అందజేశారు. 91వ వార్డులో 33, 92వ వార్డులో 38, 89వ వార్డులో 29మంది లబ్ధిదారులకు కొత్త పింఛన్లను అందజేశారు. కార్యక్రమంలో వార్డువైసిపి అధ్యక్షులు గునిశెట్టి శ్రీనివాసరావు, జి అప్పలస్వామినాయుడు, గేదెల మురళీకృష్ణ, ఐతంశెట్టి గోపి, వైసిపి నగర కార్యదర్శి ఆళ్ల పైడిరాజు, ఎపిడి శ్రీరామ్ పాల్గొన్నారు.

భీమునిపట్నం : ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గంలోని నాలుగు జివిఎంసి వార్డుల్లో కొత్తగా . మంజూరైన పింఛన్లను సంబంధిత లబ్ధిదారులకు ఎమ్మెల్యే ముత్తంశెట్టి అందజేశారు. కార్యక్రమంలో జెడ్సి బొడ్డేపల్లి రాము, 4వ వార్డు కార్పొరేటర్ దౌలపల్లి కొండబాబు, పిఎసిఎస్ అధ్యక్షులు అక్కరమాని రామునాయుడు, ఎఎంసి చైర్మన్ యలమంచిలి సూర్య నారాయణ, యుసిడి, ఎపిడి ,ఎల్లపు సంతోష్ కుమార్, 2,3 వార్డుల వైసిపి ఇంఛార్జిలు అల్లిపిల్లి నరసింగరావు, గుండాసు మధు నాయుడు, ఎస్ సరళారాణి, ఎస్ కరుణాకరరెడ్డి పాల్గొన్నారు

గొలుగొండ:మండలంలో నూతనంగా మంజూరైన 180 పింఛన్లను ఆయా గ్రామాల్లో ప్రజాప్రతినిధులు, వాలంటీర్లు లబ్ధిదారులకు అందజేశారు. మండలంలో కొత్త మల్లంపేటలో సర్పంచ్ పోలిరెడ్డి రాజుబాబు, గొలుగొండ పంచాయతీలో సర్పంచ్ కసిపల్లి అప్పారావు, ఎన్.కంఠారం పంచాయతీలో సర్పంచ్ బిడిజాన రాజేశ్వరి ఆధ్వర్యంలో నూతన పింఛన్లు లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పక్షపాతం లేకుండా అర్హులందరికీ జగనన్న ప్రభుత్వంలో సంక్షేమ పథకాలు అందుతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో సచివాలయ డిజిటల్ అసిస్టెంట్లు, ప్రజాప్రతినిధులు వాలంటీర్లు పాల్గొన్నారు.

అచ్యుతాపురం : మండలంలోని గొర్లి ధర్మవరం గ్రామానికి చెందిన కిడ్నీ వ్యాధిగ్రస్తుడు గొర్లె అప్పలరాజుకు మంజూరైన పింఛన్ను శుక్రవారం గ్రామ సర్పంచ్ గొర్లి అశ్విని నూకరాజు, మడక కోటేశ్వరరావు, జి.రామజోగి, ఎన్.తాత నాయుడు చేతుల మీదుగా అందజేశారు. గొర్లె అప్పలరాజు, కొన్నాళ్లుగా కిడ్నీ వ్యాధితో బాధపడుతున్నాడు. ఆయనకు డయాలసిస్ చేయడానికి ఆర్థిక స్తోమత లేకపోవడంతో ఎలమంచిలి ఎమ్మెల్యే కన్నబాబు రాజును ఆశ్రయించారు. ఎమ్మెల్యే సిఫారసు మేరకు ప్రతినెల రూ.10వేలు పెన్షన్ మంజూరు చేస్తూ ఉత్తర్వులు మంజూరయ్యాయి. అలాగే రామన్నపాలెం గ్రామంలో అర్హులైన ఏడుగురికి పింఛన్లు, 15 మందికి కొత్తగా రేషన్ కార్డులు మంజూరు చేశారు. లబ్ధిదారులకు ఎంపీటీసీ సభ్యుడు లాల్ శ్రీను సచివాలయ కన్వీనర్ డి నాయుడుబాబు చేతుల మీదుగా పంపిణీ చేశారు.



మ్యాప్ పరిశీలిస్తున్న యువరాజు

కారిడార్ భూముల పరిశీలన

ప్రజాశక్తి -నక్కపల్లి:వైజాగ్ చెన్నై ఇండస్ట్రియల్ కారిడార్ కోసం ఏపీఐఐసీ అధికారులు సేకరించిన భూములను శుక్రవారం పరిశ్రమల శాఖ కార్యదర్శి ఎన్.యువరాజ్ పరిశీలించారు. మండలంలోని పాటిమీద, అమలాపురం, బోయపాడు, చందనాడ తదితర గ్రామాల్లో సేకరించిన మొదటి పేజ్ కు సంబంధించి 1100 ఎకరాల భూములను పరిశీలించారు. ప్రభుత్వ, జిరాయితీ భూమి ఎన్ని ఎకరాలు అని అడిగి తెలుసుకున్నారు. ఇందుకు సంబంధించిన వివరాలను అధికారులు ఆయనకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఆర్డిఓ జయరాం, ఏపీఐఏసి జనరల్ మేనేజర్, తహసీల్దార్ అంబేద్కర్ పాల్గొన్నారు .



భజన చేస్తున్న మహిళలు

ఆకట్టుకున్న భక్తి గీతాలు

ప్రజాశక్తి -నక్కపల్లి:మండలంలోని ఉపమాకలో కామాక్షమ్మ ఆలయంలో శ్రావణ శుక్రవారం పురస్కరించుకుని శ్రీనివాసా భక్త సమాజం ఆధ్వర్యంలో ఏకాహం భజన కార్యక్రమం నిర్వహించారు. శుక్రవారం ఉదయం 6 గంటలకు ప్రారంభమైన భజన శనివారం ఉదయం 6 గంటలకు ముగుస్తుంది. భజన బృంద సభ్యులు ఆలపించిన భక్తి గీతాలు భక్తులను ఎంతగానో ఆకట్టుకున్నాయి.

సబ్ జూనియర్ బ్యాడ్మింటన్ పోటీలు ప్రారంభం

ప్రజాశక్తి- ఎంవిపి కాలనీ : ఎంవిపి కాలనీ స్పోర్ట్స్ ఎరీనాలో ఆంధ్రప్రదేశ్ స్టేట్ సబ్ జూనియర్ బ్యాడ్మింటన్ ఛాంపియన్షిప్- 2023 పోటీలను మేయర్ గొలగాని హరి వెంకటకుమారి శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ, ముఖ్యమంత్రి జగన్మోహన్రెడ్డి క్రీడలకు ఎంతో ప్రాధాన్యత ఇస్తున్నారన్నారు. రాష్ట్ర నలుమూలల నుంచి దాదాపు 300 మంది చిన్నారులు సెప్టెంబర్ 3వ తేదీ వరకు క్రీడలలో పాల్గొంటారని తెలిపారు. జివిఎంసి కమిషనర్ సిఎం.సాయికాంత్ వర్మ మాట్లాడుతూ, విశాఖ నగరంలో అంతర్జాతీయ క్రీడలు ఆడేందుకు అన్ని మౌలిక వసతులు ఉన్నాయని, ప్రతి ఒక్కరూ ఏదో ఒక క్రీడను ఎంచుకొని అందులో రాణించాలని కోరారు. అనంతరం ఎమ్మెల్సీ వంశీకృష్ణ, సెక్రటరీ పల్లా శ్రీనివాసరావు తదితరులు క్రీడాకారులను ఉద్దేశించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సిఎఫ్ఎ చుక్కల శ్రీనివాసరావు, ఆర్గనైజింగ్ కార్యదర్శి ఉష శ్రీ పాల్గొన్నారు.



జ్యోతి ప్రజ్వలన చేసి పోటీలను ప్రారంభిస్తున్న మేయర్ హరివెంకట కుమారి

భూములకు రిజిస్ట్రేషన్లు కల్పించాలి

ప్రజాశక్తి-నక్కపల్లి:నక్కపల్లిలోని సర్వే నెంబర్ 237/2లో ఉన్న భూములకు రిజిస్ట్రేషన్ సౌకర్యం కల్పించాలని కాంగ్రెస్ పార్టీ నేత శంకర్ శుక్రవారం జిల్లా రిజిస్టర్ జానకి దేవికు వినతిపత్రం అందజేశారు. సబ్ రిజిస్టర్ కార్యాలయంలో శుక్రవారం శంకర్ ఆమెను కలిసి సమస్యను విన్నవించారు. నక్కపల్లి గ్రామానికి చెందిన చెందిన సర్వే నెంబర్ 237 /2లో ఉన్న 20 ఎకరాల్లో ఎండోమెంట్ భూములు 22 ఎ రికార్డుల్లో నమోదు కావడంతో రిజిస్ట్రేషన్లు నిలిపి వేశారన్నారు. ఇండ్ల స్థలాలు, భూములు రిజిస్ట్రేషన్లు జరగకపోవడంతో క్రయవిక్రయాలు జరపడానికి అవకాశం లేకుండా పోయిందన్నారు. దీంతో ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారని, అధికారులు స్పందించి రిజిస్ట్రేషన్ అయ్యే విధంగా చర్యలు చేపట్టాలని కోరారు .



వినతిపత్రం ఇస్తున్న శంకర్

మాతాశిశు మరణాల నియంత్రణే లక్ష్యం

ప్రజాశక్తి-గొలుగొండ:గర్భిణీలు, బాలింతలు, శిశువుల ఆరోగ్యంపై భారత ప్రభుత్వం కుటుంబ సంక్షేమశాఖ ఆధ్వర్యంలో వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందని స్టేట్ రీజనల్ ప్రోగ్రాం ఆఫీసర్ ఆర్.మోహనరావు తెలిపారు. శుక్రవారం గొలుగొండ ఆశ కార్యకర్తలు, ఏఎన్ఎంలతో కిల్కారి సేవలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గర్భిణీలు, బాలింతలు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, పాటించాల్సిన ఆహార నియమాలు, వైద్య పరీక్షలు తదితర అంశాలపై అప్రమత్తం చేసేందుకు కిల్కారి పేరిట వాయిస్ కాల్స్ అందించేందుకు రూపకల్పన చేసిందన్నారు. గర్భవతిగా ఉన్నప్పుడు స్థానిక ఏఎన్ఎం దగ్గర గర్భస్థ వివరాలను నమోదు చేయించుకొనేటప్పుడు ఇచ్చిన మొబైల్ నెంబర్కు ఈ కిల్కారి వాయిస్ కాల్స్ వస్తాయన్నారు. గర్భవతులలో తలెత్తే ఎన్నో సందేహాలను నివృత్తి చేసే విధంగా ఈ వాయిస్ కాల్ సందేశం ఉంటుందన్నారు. మహిళ గర్భం దాల్చిన నాలగవ నెల నుంచి పాలిచ్చే తల్లుల వరకు బిడ్డకు ఏడాది వయస్సు వచ్చే వరకు 72 సార్లు వాయిస్ కాల్స్ సందేశాలు వచ్చేలా కిల్కారి కార్యక్రమాన్ని డిజైన్ చేశారన్నారు. క్షేత్ర స్థాయి సేవలు అందించే ఆశ కార్యకర్తల నాలెడ్జిని అభివృద్ధి చేయుటకు మొబైల్ అకాడమీ కృషి చేస్తుందన్నారు. తల్లిబిడ్డల ఆరోగ్యాన్ని సంరక్షించే ఈ బృహత్తర కార్యక్రమంపై ప్రతి గర్భవతికి అవగాహన కల్పించే దిశగా ఆశ కార్యకర్తలు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో గొలుగొండ పిహెచ్సి వైద్యాధికారులు శ్యామ్కుమార్, ధనుంజయనాయుడు, చీడిగుమ్మల మధుసూధన్, అశ్విని శైలజ, ఏఎన్ఎంలు, ఆశ కార్యకర్తలు, పిహెచ్సి సిబ్బంది పాల్గొన్నారు.



మాట్లాడుతున్న మోహనరావు



సర్టిఫికెట్ ఇస్తున్న కోచ్, డైరెక్టర్స్

బాక్సింగ్ క్రీడాకారులకు అభినందనలు

ప్రజాశక్తి -నర్సీపట్నం టౌన్:రాష్ట్ర స్థాయి ఉషు ఖేలో ఇండియా పోటీలలో నర్సీపట్నం నుంచి నలుగురు బాక్సింగ్ క్రీడాకారులు ప్రతిభ చాటడంతో మున్సిపల్ వైస్ చైర్మన్ కోనేటి రామకృష్ణ అభినందించారు. ఈ నెల 29, 30 తేదీలలో గుంటూరులో జరిగిన వూషు పోటీలలో పాల్గొన్న క్రీడాకారులు గోల్డ్ మెడల్స్ సాధించారు. సీనియర్ లో వేపాడ ప్రియాంక, 70కేజీ ల జూనియర్ లో బి.రాజరాజేశ్వరి, 52కేజీ సబ్ జూనియర్ కేటగిరీలో కురచా శరణ్య శశిప్రియ, కురచా శర్వాణి బంగారు పతకాలు సాధించారు. మున్సిపల్ వైస్ చైర్మన్ కోనేటి రామ కృష్ణ, గొల్లవెల్లి రాము, వైసిపి టౌన్ ప్రచార కమిటీ కన్వీనర్ కోనేటి రామకృష్ణలు మాట్లాడుతూ, జాతీయ స్థాయిలో మెడల్స్ సాధించడంపై ఆనందం వ్యక్తం చేశారు. డైరెక్టర్స్ బోలెం శివ, కోచ్ ఎర్ర శేఖర్, క్రీడాకారులను అభినందించారు. వీరంతా సౌత్ జోన్ నేషనల్ పోటీలకు వెళతున్నారని కోచ్ శేఖర్ తెలిపారు.

అయ్యన్న ఇంటికి అభిమానులు



మాట్లాడుతున్న అయ్యన్న

ప్రజాశక్తి -నర్సీపట్నం టౌన్:టీడీపీ మాజీ మంత్రి చింతకాయల అయ్యన్నపాత్రుడును అరెస్టు చేయడంతో నర్సీపట్నంలో ఆయన ఇంటి వద్ద అభిమానులు కోలాహలం ఏర్పడింది. గతంలో ఆయన తనయుడు రాజేష్, విజయ్, అయ్యన్న పాత్రులను ఇప్పటికే పలుమార్లు అరెస్టు చేయడం విడిచిపెట్టడం జరిగింది. ఈ క్రమంలోనే శుక్రవారం అయ్యన్నను తాళ్లపాలెం సమీపంలో అరెస్టు చేశారని, వెంటనే విడుదల చేశారని అయ్యన్న తెలిపారు. ఇటీవల గన్నవరం యువగళం సభలో ముఖ్యమంత్రి, మంత్రుల్ని విమర్శించినందుకు అరెస్టు చేసినట్లు తెలుస్తోంది. అయ్యన్న మాట్లాడుతూ, ఈనెల 4న తన పుట్టినరోజు సందర్భంగా స్థానిక ఎన్టీఆర్ ఏరియా ఆసుపత్రిలో మెగా రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు.ప్రతి ఒక్కరూ ఈ రక్తదాన కార్యక్రమంలో పాల్గొని రక్తదానం చేయాలని కోరారు.ప్రతిపక్ష నాయకుల పై కక్ష తీర్చుకునే తీరు మంచిది కాదని హితవు పలికారు. ఇప్పటికైనా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి తన పద్ధతి మార్చుకోవాలని, తప్పులను ఎత్తిచూపటమే తెలుగుదేశం పార్టీ ప్రధాన లక్ష్యం అని అయ్యన్న తెలిపారు.

అయ్యన్నపై అక్రమ కేసులు అమానుషం

అనకాపల్లి : మాజీ మంత్రి, టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు చింతకాయల అయ్యన్నపాత్రుడును ప్రతిసారి వైసీపీ ప్రభుత్వం కుంటు సాకులతో అక్రమ కేసులు బనాయిస్తూ వేధిస్తున్నారని టిడిపి జిల్లా అధ్యక్షులు బుద్ధ నాగ జగదీశ్వరరావు విమర్శించారు. శుక్రవారం ఆయన స్థానిక విలేకర్లతో మాట్లాడుతూ కృష్ణా జిల్లా పోలీసులు 41ఏ నోటిఫికేషన్ ఇవ్వడానికి అరెస్టు చేయవలసిన అవసరం ఏమొచ్చిందని ప్రశ్నించారు. ఇది అమానుషమన్నారు. సమావేశంలో కడిమిశెట్టి నరసింహారావు, కోట్ని రామకృష్ణ, బోడి వెంకటరావు, బర్నికాన శ్రీనివాసరావు పాల్గొన్నారు.

కె.కోటపాడు : అయ్యన్న పాత్రుడిని అరెస్టు చేయడం వైసిపి నిరంకుశ పాలనకు పరాకాష్ట అని టిడిపి మాడుగుల నియోజకవర్గ నాయకులు శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. అయ్యన్న అరెస్టును తీవ్రంగా ఖండిస్తున్నట్టు చెప్పారు.



ఆందోళన చేస్తున్నమత్స్యకారులు

633వ రోజుకు మత్స్యకారుల ధర్నా

ప్రజాశక్తి -నక్కపల్లి :హెటిరో డ్రగ్స్ కంపెనీ పైప్లైన్ కి వ్యతిరేకంగా మత్స్యకారులు తలపెట్టిన శాంతి యుత మహాధర్నా 633 వ రోజుకు చేరింది. శుక్రవారం ఆందోళన శిబిరం వద్ద సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు అప్పలరాజు మత్స్యకారులతో కలిసి పైప్ లైన్ కు వ్యతిరేకంగా పెద్ద పెట్టున నినాదాలు చేశారు. మత్స్యకారుల జీవన విధానాన్ని దృష్టిలో పెట్టుకొని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఇచ్చిన అనుమతులను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. మత్స్యకారులకు న్యాయం జరిగే వరకూ పోరాటాన్ని కొనసాగిస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి ఎం.రాజేష్, మత్స్యకారుల నాయకులు జీ.సోమేశ్వరావు, సి.హెచ్.సోమేష్, పి.కోటి, జీ.కాశీ, వి.అప్పారావు, బి.నూకరాజు, ఎం.బాబ్జీ, వి.దేవుడు, ఆదిరాజు పాల్గొన్నారు.

గోదాదేవి తిరువీధి సేవ

ప్రజాశక్తి-నక్కపల్లి:మండలంలోని ఉపమాక వెంకన్న ఆలయంలో శ్రావణ శుక్రవారం సందర్భంగా గోదాదేవి అమ్మవారి తిరువీధి సేవ వైభవంగా నిర్వహించారు. మాఢవీధుల్లో రాజా ధిరాజ వాహనంపై గోదాదేవి అమ్మవారిని అలంకరించి ఊరేగించారు. భక్తుల గోవింద నామస్మరణ, మంగళవాద్యాలతో తిరువీధి సేవ జరిగింది. అనంతరం ఆలయంలోని ఆండాళ్లమ్మ సన్నిధి మూలవిరాట్ ఆలయం వద్ద ప్రధానా ర్చకులు గొట్టుముక్కల వర ప్రసాదాచార్యులు, అర్చకులు, పీసపాటి శేషాచార్యులు, భాగవతం గోపాలాచార్యులు, నండూరి రాజగోపాల్ ఆచార్యులు, సహస్రకుంకుమార్చన చేశారు. అనంతరం భక్తులకు ప్రసాదాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం సిబ్బంది వి.రాజేంద్ర, గ్రామానికి చెందిన రేజేటి సింగరాచార్యులు పాల్గొన్నారు.



మాడవీధుల్లో ఊరేగిస్తున్న భక్తులు

ఇంకుడు గుంతల పనులు ప్రారంభం

ప్రజాశక్తి-నక్కపల్లి:స్థానిక తహసీల్దార్ కార్యాలయం వద్ద శుక్రవారం ఇంకుడు గుంతలు ఏర్పాటుకు ప్రజాప్రతినిధులు చేతుల మీదుగా పనులు ప్రారంభించారు. రాష్ట్ర కాపు కార్పొరేషన్ డైరెక్టర్ వీసం రామకృష్ణ, తహసీల్దార్ అంబేద్కర్, ఎంపీపీ రత్నం, వైస్ ఎంపీపీ నానాజీ, ఏవో సీతారామరాజు, వైసిపి నాయకులు తళ్ళ భార్గవ్, తాతారావు, బంగార్రాజు, ఉపాధి పథకం ఏపీఓ, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



ప్రారంభిస్తున్న ప్రజా ప్రతినిధులు